ప్రజాశక్తి
మంగళవారం 9 ఏప్రిల్ 2024 | 8 పేజీలు
ఎన్‌టిఆర్ | కృష్ణా





సిపిఎం సెంట్రల్, గన్నవరం అభ్యర్థులుగా

బాబూరావు, కళ్లం

ఉద్యమాలే ఊపిరిగా బరిలోకి బాబూరావు



ప్రజాశక్తి - విజయవాడ, గన్నవరం: విజయవాడ సెంట్రల్, గన్నవరం నియోజకవర్గాల సిపిఎం అభ్యర్థులుగా చిగురుపాటి బాబూరావు, కళ్లం వెంకటేశ్వరరావు పోటీ చేస్తున్నారు. ఈ మేరకు వారి అభ్యర్థిత్వాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సోమవారం ప్రకటించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా ఉన్న సిహెచ్.బాబూరావు 1962 ఏప్రిల్ 24న విజయవాడలో సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు వరలక్ష్మి, బాలనాగేశ్వరరావు. ఆ దంపతులకు రెండో కుమారుడైన సిహెచ్.బాబూరావు నగరంలోని మాంటిస్సోరి పాఠశాలలో పాఠశాల విద్యనభ్యసించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా ఇన్ మెకానికల్ ఇంజినీరింగ్ చదివి డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణులయ్యారు. 1978-1981లో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)లో చేరి పాలిటెక్నిక్ కళాశాలలో నెలకొన్న అనేక సమస్యలపై విద్యార్థులు నిర్వహించిన పోరాటాలకు నేతృత్వం వహించారు. 1979-80లో కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఆర్ట్స్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. 1980లో సిపిఎం సభ్యత్వం తీసుకున్నారు. 1980-81లో కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అలాగే 1981లో ఎస్ఎఫ్ఐ విజయవాడ నగర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1981-82లో డిప్లమో హోల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన విద్యార్థులు నిర్వహించిన 150 రోజుల చారిత్రక సమ్మెకు నేతృత్వం వహించారు. 1983 నుంచి ఎస్ఎఫ్ఐ ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. 18 ఏళ్ల వయసులోనే సిపిఎం నగర కమిటీ సభ్యునిగా, 21 ఏళ్ల వయసులోనే పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా కమిటీ సభ్యునిగా, 29 ఏళ్ల వయసులోనే పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా బాధ్యతలు (మిగతా 2లో)

ఎన్నో ఉద్యమాలకు కళ్లం వెంకటేశ్వరరావు నేతృత్వం



ప్రజాశక్తి - గన్నవరం : కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థిగా పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు పోటీ చేస్తున్నారు. ఈ మేరకు ఆయన అభ్యర్థిత్వాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సోమవారం ప్రకటించారు. గన్నవరం మండలం ముస్తాబాదలో కళ్లం నారాయణ, సువార్తమ్మ దంపతులకు 1966లో సాధారణ వ్యవసాయ కార్మిక కుటుంబంలో జన్మించిన ఆయన బిఎ వరకు చదువుకున్నారు. భార్య కళ్లం సరస్వతి. ఆయనకు ముగ్గురు కుమారులు అరుణ్, అశోక్, అనీల్ ఉన్నారు. మూడో కుమారుడు 1985కు పూర్వమే జన్మించాడు. 1989లో సిపిఎం సభ్యత్వం తీసుకున్న ఆయన ఉద్యమ ప్రస్థానంలో 30 రోజులపాటు జైలు జీవతం గడిపారు. ప్రస్తుతం సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఉన్న ఆయన గతంలో పార్టీ గన్నవరం డివిజన్ కార్యదర్శిగా, మండల కార్యదర్శిగా బాధ్యతలు (మిగతా 2లో)

నిన్న ప్రత్యర్థులు..నేడు మిత్రులు..

టిడిపి ఎన్నికల ప్రచార సభలో ఒకే వేదికపై బాలశౌరి, కొనకళ్ల, కొలుసు, బోడే

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత వత్రువులు ఉండరనే నానుడి ఉండనే ఉంది. టిడిపి అధినేత చంద్రబాబు ఆదివారం కృష్ణాజిల్లాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభ దీనికి అద్దం పడుతోంది. సుదీర్ఘకాలం అధికార, విపక్షాల్లో ఉండి పరస్పర ఆరోపణలు చేసుకున్న నేతలు ఇప్పుడు ఒకే వేదికపైకి రావడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. కృష్ణాజిల్లాలో మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి, పెనమలూరు ఎంఎల్ఎ కొలుసు పార్థసారథి సుదీర్ఘకాలం కాంగ్రెస్, వైసిపిల నుండి ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్ హయాంలో పార్థసారథి మంత్రిగానూ బాధ్యతలు నిర్వహించారు. 2014 ఎన్నికల్లో వైసిపి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులుగా పోటీచేసిన కొలుసు పార్థసారథి టిడిపి అభ్యర్థి కొనకళ్ల నారాయణపై ఓటమి పాలయ్యారు. 2019లో పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి బోడే ప్రసాద్‌పై కొలుసు గెలుపొందారు. బాలశౌరి, పార్థసారథి రెండు దశాబ్దాలకుపైగా టిడిపికి వ్యతిరేకంగా జిల్లాలో గళం వినిపించారు. ఈసమయంలోనే 2004 నుంచి 2014 వరకు టిడిపి ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. ఈ కాలంలో జిల్లాలో ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా, టిడిపి జిల్లా అధ్యక్షునిగా దేవినేని ఉమా కాంగ్రెస్ ప్రభుత్వంపైన, ఆ కాలంలో మంత్రిగా ఉన్న పార్ధసారధిపైన తీవ్ర విమర్శలు చేశారు. 2019 ఎన్నికల అనంతరం పెనమలూరు నియోజకవర్గంలో మట్టి, ఇసుక అక్రమ రవాణాపైన బోడే ప్రసాద్‌తోపాటు పలువురు టిడిపి నాయకులు ఆందోళనలు నిర్వహించారు. పెనమలూరు నియోకవర్గంలో యనమలకుదురు వంతెన నిర్మాణ వ్యవహారంలో కొలుసు పార్ధసారధి, బోడే ప్రసాద్ పరస్పర దూషణలకు దిగారు. వంతెన నిర్మించాలని ఆందోళన చేస్తున్న టిడిపి కార్యకర్తలపైనే పోలీసులు లాఠీలు ఝుళిపించడంపై బోడే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉయ్యూరులోనూ టిడిపి నాయకులు, మాజీ ఎంఎల్‌సి వై.వి.బి.రాజేంద్రప్రసాద్, పార్ధసారధి మధ్య అనేక సందర్భాల్లో మాటల యుద్ధం సాగింది. అయితే ఆదివారం జరిగిన జనగళం సభల్లో తాజాగా వీరందరూ చెట్టపట్టాలు వేసుకుని ఒకే వేదికపై నిలబడి ఓట్లు అభ్యర్ధించారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబును బలపర్చాలని, ఎన్నికల్లో పోటీచేస్తున్న తమను గెలింపించాలని కోరడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

తాగునీటి సమస్య నివారణకు చర్యలు : డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా ప్రణాళికాయుతంగా చర్యలు తీసుకున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పనులు, విద్యుత్ సరఫరా పరిస్థితులపై సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయ వీసీ హాల్ నుంచి కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. డ్వామా పీడీ జె.సునీత తదితరులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ముఖ్యంగా మధ్యస్థ కరువు మండలాలైన తిరువూరు, గంపలగూడెం ప్రాంతాలతోపాటు ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు మంచినీటితోపాటు చేయాల్సిన ఇతర ఏర్పాట్లపై కలెక్టర్ ఆదేశాలిచ్చారు.



ఎంసిఎంసి కార్యకలాపాలను పరిశీలించిన కలెక్టర్

కలెక్టరేట్‌లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ), సోషల్ మీడియా సెల్ కార్యకలాపాలను సోమవారం కలెక్టర్ డిల్లీరావు పరిశీలించారు. రాజకీయ ప్రకటనలకు ఇచ్చే సర్టిఫికేషన్, వివిధ మాధ్యమాల్లో ప్రచురితమైన, ప్రసారమైన వార్తలు, కథనాలపై వచ్చే ఫిర్యాదుల పరిశీలన, పరిష్కారం తదితరాలకు సంబంధించి కమిటీ చేపడుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. వివిధ ఛానళ్లలో వస్తున్న వార్తలు, కథనాల పర్యవేక్షణకు చేసిన ఏర్పాట్లను కూడా పరిశీలించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి యు.సురేంద్రనాథ్ ఉన్నారు.



ఉగాది దేవర

ఉగాది దేవరా - జగాలబ్రోవగా
జనాల కావగా - ఉగాది దేవ! రా....

ప్రతీక్షణం అనేకమంది పుడుతున్నారు
ప్రతీదినం అనేకమంది వెడుతున్నారు
గతించినట్టి వారి వంతు పావు కాగితం
జనించినట్టి వారి హక్కు గొప్ప స్వాగతం...
ఉగాది దేవరా...

అదేమిటో ప్రవేశమెంతో సరదా నాకు
అలాగనే ఫలాయనాలు ఘబరా నాకు
సమాధి మీద కార్చలేను నక్రాశ్రువులు
ఉగాదిమీద అల్లగలను ఉహాంశువులు...
ఉగాది దేవరా...

వసంత దేవరా! ఉగాది దేవరా! దొరా!
ఉషస్సుతో తమస్సు పోరి గెల్వలేదురా
చస్తున్న వారితో జగత్తు చావబోదురా
వస్తున్నవారి రాక నాపువాడె లేడురా...
ఉగాది దేవరా...

- శ్రీశ్రీ (జనశక్తి ద్వైవారపత్రిక - 26.03.1966)



రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : మంగళవారం సాయంత్రం 6.36
సహర్ : బుధవారం ఉదయం 4.40



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అభ్యర్థిని మార్చాలని వినతి

ప్రజాశక్తి - వీరులపాడు : నందిగామ నియోజక వర్గ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిని మార్చాలని పిసిసి మెంబర్లు, మండల అధ్యక్షులు విజయవాడ రూరల్ జిల్లా అధ్యక్షుడికి వినతి పత్రం అందజేశారు. అభ్యర్థి ప్రవర్తన సరిగా లేకపోవడం, స్థానికేతరుడు కావడంతో మార్చాలని వారు వినతిపత్రంలో కోరారు. ఈ వినతిపత్రాన్ని విజయవాడ పార్లమెంట్ కోఆర్డినేటర్ ధనికుల మురళీకి, ఆంధ్రరత్న భవన్ ఇన్‌ఛార్జికి, పీసీసీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిలకు ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు పంపినట్లు వారు తెలిపారు.



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ అభిమన్య

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - వత్సవాయి : మండలం లోని దబ్బాకుపల్లి గ్రామంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అభిమన్య మాట్లాడారు. మోడల్ కోడ్ కండక్ట్, ఎన్నికలకు సంబంధించి ఎటువంటి చర్యలు అమలులో ఉంటాయో ప్రజలకు తెలిపారు. సత్ప్రవర్తన కలిగి ఉండాలని ప్రజలకు సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొండవలు జరిగినా కారకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే రౌడీ షీట్లు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ప్రజలు సమయస్ఫూర్తితో సమన్వయంతో ఉండాలని సూచించారు.



సక్కుబాయికి నివాళులర్పిస్తున్న పలువురు నాయకులు

శ్రీరామ్ రాజగోపాల్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎన్‌డిఎ కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ మాతృమూర్తి శ్రీరాం సక్కుబాయి (90) ఆదివారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం శ్రీరఘురాం, మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్, ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఎ సామినేని ఉదయభాను వారి స్వగృహానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శ్రీరామ్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబీకులు సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

అభివృద్ధి జరగలేదనడం హాస్యాస్పదం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నియోజకవర్గంలో గడిచిన ఐదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి గురించి చర్చకు రావాలని వైసిపి మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు సవాల్ విసిరారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ పరిశీలకులు కర్ర హర్షవర్ధన్ రెడ్డి, అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బిల్లులు వసూలు చేసుకునే వరకు పార్టీలో ఉండి, తన పనులన్నీ పూర్తి చేసుకొని టిడిపిలో చేరిన వసంత కృష్ణ ప్రసాద్ సిఎం జగన్‌ను విమర్శించటం విడ్డూరంగా ఉందన్నారు. సామాన్యుడికి మైలవరం టికెట్ ఇస్తే ఓర్వలేక లేనిపోని అబాండాలు వేస్తున్నారని కాలమే తగిన సమాధానం చెబుతుందని అన్నారు.వైసిపిలో గెలిచి వసంత పార్టీని



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరావు

సర్వనాశనం చేశారని గ్రామాల్లో ఏర్పాటు చేసి నాయకులు మధ్య చర్చి పెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ అప్ప డిసత్యనారాయణ రెడ్డి, గర్నెపూడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ప్రతిష్టతకు కృషి చేయండి: స్వామిదాసు

ప్రజాశక్తి - గంపలగూడెం : అలకలు మాని పార్టీ ప్రతిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తిరువూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ హితవు పలికారు. సోమవారం ఉదయం స్థానిక మారుతి మిల్లు ఆవరణలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సదస్సు కొత్తగుండ్ల నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, నాయకులు మొదట గంటసేపు అసంతృప్తి వెల్లువ వికసించింది. కార్యక్రమ తుది ప్రసంగం చేసిన స్వామిదాస్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓటర్ లిస్టుల పరిశీలన, ఏ ఇంటిలో ఏ ఓటు ఎవరికి పడుతుంది? అన్న ఎనాల్సిస్ పూర్తి చేసుకున్నట్లు గుర్తు చేశారు. ఏదీ లేకుండా గ్రామంలో ఏ నాయకుడు, ఏ కార్యకర్త, గృహాలు సందర్శించకుండా, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సరైంది కాదన్నారు. ఇకనుండి గ్రామంలో పార్టీని గాడిలో పెట్టి, ఓట్ల వేటకు వెళ్లేందుకు సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకోవడం మంచిదని



సదస్సుకు హాజరైన వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులుత

సూచించారు. పార్టీ మొదటి కాలం నుండి అన్ని అంశాల్లో ప్రాధాన్యత సంతరింప చేసుకున్న ఆడపు శ్రీనివాసరావు సదస్సుకు రాకపోవడంతో నాయకులు స్పందించారు. కార్యక్రమం అనంతరం స్వామి దాసుతో సహా నాయకులు ఇంటికి వెళ్లి పరామర్శించి, ఇది సరైన సమయం కాదని, సమస్యలుంటే సరి చేస్తామని హామీ ఇచ్చి అలకను మాన్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, సమిష్టిగా పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా ఉగాది

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : క్రోధి నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని గండ్రాయి మెయిన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నేలవెల్లి.రమేష్ బాబు మాట్లాడుతూ తెలుగు వారు జరుపుకునే పండుగలలో ముఖ్యమైన పండుగ ఉగాది అని తెలుగు నెలల ప్రకారం మనకు వచ్చే మొదటి పండుగని, ఉగాది పచ్చడిలో ఉండే తీపి, పులుపు, చేదు, వగరు, కారం, ఉప్పు మన జీవితం సారాంశాన్ని తెలియజేస్తుందని, తెలుగు వారి ఆచార వ్యవహారాలు, కట్టు బాట్లు, సాంప్రదాయాలు ఈ పండుగలో ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు, జ్యోతి కుమారి, రమాదేవి, పద్మావతమ్మ, ముక్తేశ్వర రావు, అంగన్వాడీ టీచర్ తిరుపతమ్మ, ఆయా ఈశ్వరమ్మ, వంట ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు. క్రోధి నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక విజ్ఞాన్ హైస్కూల్లో వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన సామినేని విమలాబాను ఫౌండేషన్ చైర్మన్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలాబాను ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విమలాబాను మాట్లాడుతూ అమ్మ నేర్పిన కమ్మనైన తెలుగును, సంస్కృతి



ఉగాది వేడుకల్లో విద్యార్థులు

సాంప్రదాయాలను మీరు ఆచరిస్తూ భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి, విశ్వభారతి కళాశాల కరస్పాండెంట్ కె.టి.పద్మ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలోని బ్యాంక్ సెంటర్లో గల ఖాజీ మసీదు వద్ద పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. వంశపారంపర్య ప్రభుత్వ నోటిఫైడ్ ఉమ్మడి కృష్ణాజిల్లా ఖాజీ అయిన హబీబుల్లా హూస్సేనీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. కొండపల్లి పట్టణంలోని సుమారు 500 మంది పేద ముస్లిం మహిళలకు రంజాన్ పండుగ సామాగ్రిని అందజేశారు. రంజాన్ ప్రత్యేకత సాటి మనిషికి సహాయపడాలని కోరారు.

ఉద్యమాలే ఊపిరిగా బరిలోకి బాబూరావు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వర్తిస్తున్నారు. 1986లో మాస్కోలో జరిగిన అంతర్జాతీయ యువజనోత్సవాలకు భారతదేశం నుంచి ప్రతినిధిగా హాజరయ్యారు. 1987లో సిఐటియు బాధ్యతలను స్వీకరించారు. సుదీర్ఘకాలం సిఐటియు విజయవాడ నగర ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యునిగా, అఖిలభారత కౌన్సిల్ మెంబర్‌గా ఉండి అనేక కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. 1995లో విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో మొట్టమొదటి సారి అప్పటి 23వ డివిజన్ నుంచి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. అప్పటి 23, 24 డివిజన్లు ప్రస్తుతం 58వ డివిజన్‌కు ఆయన వరుసగా మూడుసార్లు సిపిఎం కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. 15 ఏళ్లపాటు కార్పొరేటర్‌గా, 13 ఏళ్లపాటు విఎంసి కౌన్సిల్‌లో సిపిఎం ఫ్లోర్‌లీడర్‌గా, రెండేళ్లపాటు విఎంసి స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించి తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని నేతగా నిలిచారు. ప్రజా సమస్యలపై నిర్వహించిన ఉద్యమ ప్రస్థానంలో ఆయన పలు కేసుల్లో జైలు జీవితం కూడా గడిపారు. ఇప్పటికీ ప్రజాపోరాటాలకు సంబంధించిన పలు కేసుల్లో కోర్టుకు హాజరవుతున్నారు. 2009, 2014, 2019లో సెంట్రల్ నియోజకవర్గం నుంచి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేశారు. 2024 ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్నారు.

ఎన్నో ఉద్యమాలకు కళ్లం నేతృత్వం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వర్తించారు. పలు కూలీ పోరాటాలు, సామాజిక, భూ పోరాటాలకు నేతృత్వం వహించారు. బలవంతపు భూ సేకరణకు వ్యతిరేక గన్నవరం ప్రాంతంలోని కొండపావులూరు, చనుపల్లివారిగూడెం, వీరపనేనిగూడెం, మల్లవల్లి గ్రామాల్లో పోరాడారు. 1995-1996 మధ్య గన్నవరం డివిజన్లో జరిగిన అనేక కూలి పోరాటాల్లో పాల్గొన్నారు. తేలప్రోలు, వెల్దిపాడు, వేంపాడు, గొల్లనపల్లి గ్రామాల్లో సామాజిక సమస్యలపై ఉద్యమం చేపట్టారు. గన్నవరం డివిజన్లో జరిగిన భూమి, ఇళ్ల స్థలాల సమస్యలపై నిర్వహించిన ఉద్యమాల్లో పాలుపంచుకున్నారు. హనుమాన్ షుగర్ ఫ్యాక్టరీ మూసివేతకు వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటంలోనూ పాల్గొన్నారు.



వరి గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి గ్రామానికి శీలం సీతయ్య 3 ఎకరాల వరిగడ్డి వాము సోమవారం దగ్ధమైంది. విషయం తెలుసుకున్న జగ్గయ్యపేట ఫైర్ ఇంజన్‌తో సిబ్బంది మంటలను అదుపు చేశారు. పక్కన ఉన్న పొలంలో రెండు రోజుల క్రితం నిప్పు పెట్టారని అది మళ్ళీ రగులుకొని వరిగడ్డి వాము దగ్ధమైందని తెలుస్తుంది. రూ.30 వేల వరకు నష్టం జరిగిందని రైతు శీలం సీతయ్య ఆవేదన వ్యక్తం చేశారు.



హనుమంతరావును సన్మానిస్తున్న దృశ్యం

హనుమంతరావుకు సన్మానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: అంతర్జాతీయ గుర్తింపు పొందిన శ్రీ శ్రీ కళా వేదిక వారి 132వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం ఏప్రిల్ 7న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కోనసీమ రచయితల సంఘం జిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉగాది కవితోత్సవంలో మండలంలోని గండ్రై గ్రామానికి చెందిన యువ కవి లింగన్న బోయిన హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవితా గానం చేసినందుకు హనుమంతరావును జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్రిమండ ప్రతాప్, అమలాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా

ప్రజాశక్తి - గంపలగూడెం : వేడూరు - తోటమూల ఎస్ఆర్ కళ్యాణమండపం సమీపంలో ట్రాక్టర్ ఇంజన్ తిరగబడిన ఘటన సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ప్రమాదంలో డ్రైవర్‌కు ఎటువంటి ప్రమాదం లేదని స్థానిక ఎఎస్ఐ రామచంద్ర రావు తెలిపారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే జెసిబి సహాయంతో ట్రాక్టర్‌ను తొలగించారు. ట్రాక్టర్ కింద ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను పరిశీలించగా క్షేమంగా ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. బాధితుడు ప్రకాశం జిల్లాకి చెందిన గంపలగూడెం మండలం తునికిపాడు - భగవాన్లపురం గ్రామాల్లో సీజనల్‌గా, (భూమి) దుక్కులు దున్నేందుకు వలస వచ్చినట్లు సమాచారం.



ట్రాక్టర్ డ్రైవర్

ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: సాధారణ ఎన్నికలకు సంబంధించి కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు పరిశీలించారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా స్ట్రాంగ్ రూమ్ లు కౌంటింగ్ హాళ్ల ఏర్పాట్లు పరిశీలించారు. ముఖ్యంగా పోలింగ్ అనంతరం ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పోలైన ఓట్లతో కూడిన ఈవీఎంలు కౌంటింగ్ కేంద్రానికి తరలించి భద్రపరుచుటకు తీసుకోవలసిన చర్యలపై జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. పోలింగ్ అనంతరం ఆయా నియోజకవర్గాల నుండి ఈవీఎంలతో ఎన్ని వాహనాలు వస్తాయి, వాటికి ఏర్పాటు చేయవలసిన పార్కింగ్



అధికారులకు సూచనలిస్తున్న బాలాజీ

గురించి అధికారులతో చర్చించారు. విశ్వవిద్యాలయం ఆవరణలో ఖాళీగా ఉన్న ప్రదేశాలు పార్కింగ్ ప్రదేశాలుగా వినియోగించుకొనుటకు గల అవకాశాలు పరిశీలించారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవీఎంలు స్ట్రాంగ్ రూములలో వేరువేరు మార్గాలు అవసరమైన బార్కేడింగ్ గురించి రూపొందించిన ప్రణాళిక కలెక్టర్ పరిశీలించారు. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి, రెండవ అంతస్తులలో ఏ ఏ అసెంబ్లీ నియోజకవర్గాలకు స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేయాలో అధికారులకు సూచనలు చేశారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాల్లో ఎత్తు పల్లాలు సరి చేయించాలని అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, వాహన చోదకులకు ఆహారం సరఫరా, మొబైల్ టాయిలెట్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండాలన్నారు.డిఆర్వో కే చంద్రశేఖర రావు, ఏఎస్పీలు జి వెంకటేశ్వరరావు, ఎస్ వి డి ప్రసాద్, ఆర్డీవో ఎం వాణి, ఏడి సర్వే మనీషా త్రిపాఠి, జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ ,పంచాయతీరాజ్ ఎస్ ఈ విజయ్ కుమారి, డ్వామా పీడి జీవి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటియుసిలో చేరిక

ప్రజాశక్తి-గుడివాడ : ఆటోనగర్‌కు చెందిన వివిధ కార్మిక సంఘాలకు చెందిన 20 మంది కార్మికులు ఏఐటియుసిలో చేరారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని సిపిఐ గుడివాడ నియోజవర్గ కార్యాలయంలో ఏఐటియుసి గౌరవాధ్యక్షుడు గూడపాటి ప్రకాష్‌బాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోనగర్‌కి చెందిన వివిధ యూనియన్‌లకు చెందిన 20 మంది కార్మికులు ఏఐటియుసిలో సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కె.సురేష్, జి.ముసలయ్య, రంజిత్‌కుమార్, బాలు, ధనుష్, సన్నీ, సంతోష్‌కుమార్, విజయ్‌కుమార్, నానిబాబు, పాల్గొన్నారు.

ఐదుగురికి జరిమానా

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరంలోని వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురు వ్యక్తులకు ఒక్కో వ్యక్తికి రూ.10 వేలు చొప్పున రూ.50 వేలు జరిమానా కోర్టు విధించినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వాసా పెద్ది రాజు సోమవారం తెలిపారు. ఐదుగురు వ్యక్తులు మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను గన్నవరం మేజిస్ట్రేట్ కోర్ట్ లలో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి విధిస్తూ తీర్పు చెప్పారని తెలిపారు.

పబ్లిక్ నోటీసు

In the Court of the Junior Civil Judge at Kaikalur
O.S. No. 85/2021

Between:
Kollipara Satyamadhuri ***...Plaintiff***
AND
General Manager, Krishnaveni, Krishna District Milk Producers, Co-operative Union Ltd., Rep. by Deputy Director. ***...Defendant***

To:
General Manager, Krishnaveni Krishna District Milk Producers, Co-operative Union Ltd., Rep. by Deputy Director, Peshimam Mohammad Erfran Saleem, S/o. Abdul Samad, R/o. Veterinary Colony, Road No.5, Flat No. 106, Vijayawada-8, Vijayawada JCJC.

పై నెంబరు దావాను వాది, ప్రతివాదిపై అద్దె బకాయిలు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాదికి శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ ప్రతివాది పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు అమలుకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారం మీరు **ది. 01-05-2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు నందు స్వయముగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి ఉత్తర్వులు పొందబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది: 01-05-2024

శ్రీ జి.ఉదయ్ శంకర్
శ్రీ పి.పవన్‌కాంత్
వాది తరపు న్యాయవాదులు
సెల్: 9490339161

రాముకు టిడ్కో లబ్ధిదారుల వినతి

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి మేనిఫెస్టోలో గుడివాడ టిడ్కో కాలనీ లబ్ధిదారుల రుణమాఫీ ప్రకటించాలని టిడ్కో కాలనీ అభివృద్ధి పోరాట కమిటీ టిడిపి గుడివాడ అభ్యర్థి వెనిగండ్ల రాముకు వినతిపత్రం సోమవారం అందజేసింది. ఈ సందర్భంగా కమిటీ కార్యదర్శి బి.అరుణ మాట్లాడుతూ టిడ్కో కాలనీ లబ్ధిదారులపై రూ.670 కోట్ల రుణం ఉందని, ఈ రుణం కట్టాలని బ్యాంకుల వారు నెలనెలా నోటీసులు పంపిస్తున్నారని తెలిపారు. రెక్కాడితేగానీ డొక్కాడని పేదలు కాలనీలో ఉన్నారని, వారు అద్దెలు కట్టుకోలేక కాలనీలోకి వచ్చి ఉంటున్నారని ఇక్కడ కూడా అద్దెలంత రుణం కట్టాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఒకవైపు ఉపాధి లేక ఇబ్బందులు పడుతుంటే మరోవైపు రుణమాఫీ కోసం బ్యాంకర్ల ఒత్తిడి తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తోందన్నారు. దీనిపై గతంలో టిడిపి, వైసిపి రుణమాఫీ చేస్తామని ప్రకటించాయని, వాటిని ఈ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలని కోరారు. అవసరమైతే దీన్ని పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రంలోనే పెద్దదైన గుడివాడ టిడ్కో కాలనీ రుణమాఫీకి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మంచినీటి సమస్య



రాముకు వినతిపత్రం ఇస్తున్న కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు

తీవ్రంగా ఉందని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరగా ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో తాము చేయకూడదని, మున్సిపాలిటీ ద్వారా ఏర్పాటు చేయించేలా చూస్తానని కమిటీ సభ్యులకు తెలిపారు. టిడ్కో కాలనీ రుణమాఫీ అంశాన్ని చంద్రబాబు దృష్టిలో ఉంచానని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆర్.సంగమ్మ, సభ్యులు ఎం.దుర్గ, గౌస్, వి.దుర్గ, ఆదినారాయణ, పి.సుబ్బారావు, ఆర్. సత్యనారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

యువకుడి కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-పెడన: స్థానిక 20వ వార్డులోని రామలక్ష్మి వీవర్స్ కాలనీకి చెందిన రుద్రాక్షలు బాలాజీ కుటుంబానికి మానవతా దృక్పథంతో మున్సిపల్ మాజీ ఛైర్మన్ బల్ల జ్యోత్స్న రాణి గంగయ్య సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. అప్పుల బాధతో బాలాజీ (36) గత నెల 29వ తేదీన స్థానిక గుడివాడ రోడ్‌లోని ఒక ఆయిల్ బంక్ ప్రాంతంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న బంధువులు అతన్ని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. దీంతో మున్సిపల్ మాజీ ఛైర్మన్ అతని కుటుంబానికి నిత్యావసర సరుకులు, నగదు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా జ్యోత్స్న రాణి మాట్లాడుతూ బాలాజీ గతంలో తన కార్‌డ్రైవర్‌గా పని చేశారన్నారు. బాలాజీ కుటుంబానికి అండగా ఉంటామని హామీనిచ్చారు.

వంశీకి డిగ్రీ ప్రదానం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో పబ్లిక్ పాలసీలో అడ్వాన్స్డ్ మేనేజ్మెంట్ కోర్సులో డిగ్రీ పట్టా సోమవారం మొహాలిలో అందుకున్నారు. పాఠశాల దశ నుంచి పీజీ వరకు టాపర్‌గా నిలిచిన వంశీ, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 2021లో ఐఎస్బీ సీటు సాధించారు. భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీ, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ కలిసి సంయుక్తంగా అభివద్ధి చేసిన పబ్లిక్ మేనేజ్మెంట్ కోర్సులో చేరారు. 12 నెలల పాటు నాలుగు టర్మ్‌లలో 26 కోర్ సబ్జెక్టులను అధ్యయనం చేసి పట్టా అందుకున్నారు. పంజాబ్ రాష్ట్రంలోని మొహాలీ ఐఎస్బీ క్యాంపస్‌లో సోమవారం నిర్వహించిన స్నాతకోత్సవంలో ప్రతమ్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రుక్మణీ బెనర్జీ, భారతి ఎంటర్ ప్రైజెస్ వైస్ ఛైర్మన్ రాకేష్ భారతీ మిట్టల్, ఐఎస్బీ డీన్ మదన్ పిల్లుట్ల చేతుల మీదుగా డిగ్రీ పట్టా అందుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.





తాగునీటి సమస్యపై దృష్టి సారించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ పట్టణంలో రోజురోజుకి నీటి ఎద్దడి విపరీతంగా పెరుగుతుందని, వేసవికాలం ముందుగానే నీటి సమస్య గుడివాడ పట్టణ వాసులు ఎదుర్కొంటున్నారని, తాగునీటి సమస్యపై అధికారులు దృష్టి సారించాలని సిపిఎం మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాగునీటి సమస్యను వెంటనే ప్రభుత్వ అధికారులు పరీక్షించాల్సిందిగా కోరారు. రోజుకు గంట వదిలే నీళ్ల ఇప్పుడు అరగంట కూడా రావటం లేదని, నీరు కూడా పచ్చగా వస్తున్నాయని వాటిని శుభ్రం చేసి గుడివాడ పట్టణ ప్రజల వాసులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. చెరువుల్లో నీటిని ముందుగానే నిల్వ ఉంచుకోవాల్సి ఉండగా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిల్వ చేయలేకపోయారన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. టిడ్కో కాలనీలో కూడా నీటి సమస్య బాగా విపరీతంగా పెరుగుతుందని అక్కడ నాలుగో ఫ్లోర్‌కి నీళ్ల మోసుకు వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజిని తదితరులు పాల్గొన్నారు.



హాకర్లను కలిసిన వడ్డాది

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్డాది గోవిందరావు (రాజేష్) సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక మార్కెట్ సెంటర్‌లోని పండ్ల వర్తక సంఘ అధ్యక్షులు శాయన గాంధీ, ఫ్రూట్ హాకర్స్‌ను కలిసి మద్దతు తెలపాలని రాజేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి సత్యవతి, దగాని నిశ్చల, వర్తకులు తోట హరిబాబు, కొమ్మిరెడ్డి ఆదినారాయణ, బి.గోవిందు, వడ్డాది వెంకటరమణ, వడ్డాది శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెరువు పరిశీలన

ప్రజాశక్తి - గుడివాడ : కాల్వల ద్వారా విడుదల అయ్యే నీటిని పంపుల చెరువును నింపేందుకు ప్రతి సిబ్బంది అందుబాటులో ఉండి కృషి చేయాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డి.టి.వి కృష్ణారావు అన్నారు. సోమవారం స్థానిక పెద్దఎరుకపాడు హెడ్ వాటర్ వర్క్సులోని పంపుల చెరువును అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావు పరిశీలించి, చెరువులోని నీటి నిల్వలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన తాగునీటి చెరువులను నింపేందుకు పైనుండి గుడివాడ ఛానల్‌కు నీరు రావడం జరుగుతుందన్నారు. వేసవికాలం దృష్ట్యా మంచినీటి కాలువల ద్వారా త్రాగునీటి చెరువులను నింపేందుకై తీసుకోవలసిన చర్యలపై సిబ్బందితో చర్చించడం జరిగిందన్నారు. కాలువ నుండి విడుదల అయ్యే నీరును ప్రత్యేకంగా మోట్లార్లు వినియోగించి తాగునీటి చెరువును నింపేందుకు సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు.

10 నుండి తాగునీటి చెరువులకు నీరు : ఎండిఒ

ప్రజాశక్తి-గుడివాడ : జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి జిల్లా పంచాయతీ అధికారి సూచనల మేరకు ఈ నెల కాలువల ద్వారా విడుదల అయ్యే నీటిని తాగునీటి చెరువులను నింపాలని ఎంపిడివో కె.జ్యోతి తెలిపారు. సోమవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండలస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల పదో తేదీన తాగునీటి చెరువులను నింపేందుకు పైనుండి గుడివాడ ఛానల్‌కు నీరు రావడం జరుగుతుందన్నారు. వేసవికాలం దష్ట్యా మంచినీటి కాలువల ద్వారా త్రాగునీటి చెరువులను నింపేందుకై తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. కాలువ వెంబడి అనాథరైజ్డ్ మోటార్లు ఏమైనా ఉంటే వెంటనే వాటిని తొలగించి, సక్రమంగా తాగునీటి చెరువులను నింపేందుకై ప్రతి చెరువుకి ఒక పర్యవేక్షణ అధికారిని నియమించడం జరిగిందన్నారు. ప్రతి అధికారి త్రాగు నీటి చెరువులను వంద శాతం నింపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇపిఆర్‌డివో వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ అట్లూరి వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఏఇ అబ్దుల్ బేగ్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-పెదపారుపూడి: వెంట్రప్రగడ గ్రామ శివారు లక్ష్మీపురం గ్రామంలోని మసీదు దగ్గర ఎంపీపీ గోగం సురేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్ ముస్లింలకు ఇఫ్తార్ విందును సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గోళ్ళ సోమేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ జాజుల చిన్నారి, వైయస్సార్ వైసిపి నాయకులు మండవ జానకి జానకిరామ్ (మున్నా), మూల్పూరి చంద్రశేఖర్, చంద్రం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలోని ఏడో వార్డులో గల మసీదులో రంజాన్ ఉపవాస కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, సింహాద్రి రామ్ చరణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్‌బాషా, ముస్లిం మత పెద్దలు అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

నూకాలమ్మ జాతర


జాతరలో పాల్గొన్న వసంత, తదితరులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీలోని నూకాలమ్మ ఉత్సవాల్లో మైలవరం టిడిపి ఉమ్మడి అభ్యర్థి, శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, వైసిపి మైలవరం ఎంఎల్‌ఎ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు ఇరువురు విడివిడిగా పాల్గొన్నారు. కొండపల్లి బి.కాలనీలోని నూకాలమ్మ జాతరను పురస్కరించుకొని సోమవారం ఆలయానికి విచ్చేసిన వసంత కృష్ణప్రసాదు మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహనరావు (గాంధీ) అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాత్రికులతో పాటు పార్టీలకతీతంగా నాయకులు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌లో ఎంఎల్‌సి అరుణ్

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల పట్టణ వైసిపి అధ్యక్షుడు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు, ముస్లీం మైనార్టీ నాయకులు దీక్షకళాశాల కరెస్పాండెంట్ రజీమ్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఇఫ్తార్ విందును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం లో ప్రతి ఒక్కరు దైవం అనుసరించిన మార్గంలో నడవాలని క్రమశిక్షణ దాతృత్వం ఆధ్యాత్మిక చింతనకు ప్రతీకగా ముస్లింలు రంజాన్ మాసాన్ని పవిత్రంగా భావించి ప్రార్థనలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, ఎంపిటిసి సభ్యురాలు వేమా రోజు రమణి, ఎంపిటిసి సభ్యులు మాడుగుల మధు, మార్కెటింగ్ యార్డ్ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్ షేక్ రజీమ్ అనుమాల వాసు, షేక్ రఫీ, షేక్ తుల్లా, షేక్ షాపతూల్ల, మస్తాన్, గ్రంధి ఆదిత్య, లగడపాటి నాగేశ్వరరావు, పొన్నపల్లి శ్రీనివాసరావు, యర్రంశెట్టి బాలయ్య దాదె బుచ్చిబాబు,బడేటి మల్లీ పాల్గొన్నారు.

ఎన్నికల సెక్టార్ అధికారులతో ఆర్‌డిఒ సమీక్ష



ప్రజాశక్తి - నందిగామ : నందిగామ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ.రవీంద్రరావు కెవిఆర్ కాలేజ్‌లో సోమవారం ఎన్నికల విధి నిర్వహణ గురించి సెక్టార్ రూట్ అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సెక్టార్, రూట్ అధికారులు చేయబోయే కర్తవ్యాలు, మాక్ పోల్ గురించి, పిఒ డైరీ గురించి, ఇవిఎంల గురించి వివరించారు. రూట్ అధికారులు వారికి కేటాయించిన రూట్లను జాగ్రత్తగా చూసుకొని విధిగా పాటించాలని తెలిపారు. పిఎల విధుల గురించి కూడా వివరించారు. చివరగా అందరూ సెక్టార్ , రూట్ అధికారులతో ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్ గురించి పూర్తి అవగాహనా కల్పించారు. పోలింగ్ రోజున చాలా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశం లో నందిగామ తహశీల్దార్ వై.సరస్వతి, తహశీల్దార్ వి.సుస్వాగతం, వీరులపాడు తహశీల్దార్ కె.రాజ కిషోర్, చందర్లపాడు తహశీల్దార్ జీ.మురళీధర్, అసెంబ్లీ స్థాయి సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో సంయమనం పాటించాలి



ప్రజాశక్తి - గంపలగూడెం : ఎన్నికల్లో అందరూ సంయమనం పాటించాలని ఏసిపి మురళి మోహన్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి మండలంలోని దుందిరాల పాడు తునికిపాడు గ్రామాల్లో సిఐఎస్ బలగాలతో కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎటువంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా గ్రామం వీధుల్లో కవాతు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి సమస్యలు ఎదురైనా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని, వివరించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు సిఐ షేక్ అబ్దుల్ నబీ, స్థానిక ఎస్సై ఎస్ శ్రీను, సిఐఎస్ బలగాలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను గెలిపించండి

- సిపిఐ పశ్చిమ అభ్యర్థి జి.కోటేశ్వరరావు


ప్రచారంలో కోటేశ్వరరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎన్‌డిఎ తరపున టీమ్ ఎ గా బిజెపి, టిడిపి, జనసేన కూటమి, టీమ్ బిగా వైసిపి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని ఇండియా కూటమి బలబరిచిన సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు విమర్శించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన పలు వివాదాస్పద బిల్లులకు మన రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి రెండూ మద్దతిచ్చాయని, అందువల్లే ఈ పార్టీలు బీజేపీకి ఏ, బీ టీములుగా ఉన్నాయని మండిపడ్డారు. స్థానిక 41వ డివిజన్ దర్గా ప్రాంతంలో జి.కోటేశ్వరరావు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కమ్యూనిస్టులకు ఓటు వేస్తే ప్రజలకు, దేశానికి కలిగే ప్రయోజనాలను, బీజేపీ, టీడీపీ, జనసేన కూటమికి, వైసీపీకి ఓటు వేస్తే కలిగే అనర్థాలను వివరించారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే కమ్యూనిస్టు పార్టీ తరపున పోటీ చేస్తున్న తనకు కంకి, కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు మూలి సాంబశివరావు, తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణారావు, స్థానిక నాయకులు బాపనపల్లి వీరాంజనేయులు, టి.పూర్ణయ్య, బాపనపల్లి రవి,కార్య వర్గ సభ్యులు, ఎఐవైఎఫ్ నగర నాయకులు, మహిళా సమాఖ్య నాయకులు, పాల్గొన్నారు.

37వ డివిజన్‌లో వైసిపి ఎన్నికల ప్రచారం



ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజక వర్గంలో వైసిపి ఎన్నికల ప్రచారం సోమ వారం జరి గింది. ఈ కార్యక్ర మంలో వైసిపి ఎంపి అభ్యర్థిగా కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కేశినేని మాట్లాడుతూ సుజనా చౌదరి వల్ల విజయవాడకి కానీ, రాష్ట్రానికి కానీ ఏ మేలు జరగలేదన్నారు. తన ఆస్తులు అమ్ముకుని నమ్మకం నిలపెట్టుకున్నానని చెప్పారు. కూటమి ఎంపి అభ్యర్థి మోసగాడు, రియల్ దందాలు చేసిన వ్యక్తి అన్నారు. పశ్చిమలో ఆసిఫ్ అఖండ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, 37వ డివిజన్‌లో కార్పొరేటర్ మండేపూడి చటర్జీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పశ్చిమ నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్, జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారితో కలిసి పాల్గొన్న విజయవాడ పార్లమెంట్ వైసిపి లోక్‌సభ అభ్యర్థి, ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) ప్రతి ఇంటికి, దుకాణాలకు తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, వైసిపి ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ఇన్చార్జిలు, తదితరులు పాల్గొన్నారు. ఆసిఫ్‌ను నాని కుటుంబసభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వైసిపి పార్లమెంట్ కార్యాలయం కేశినేని భవన్‌లో నాని కుమార్తెలు కేశినేని శ్వేత, కేశినేని హైమా ఆసిఫ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించారు. పశ్చిమ నియోజకవర్గంలో ఎంపీ, ఎంఎల్‌ఎ అభ్యర్థుల సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు సంబంధించి కూలంకషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ లింగమనేని శివరాంప్రసాద్, వైసిపి నాయకులు షేక్ అమానుల్లా, షేక్ మొహిద్దీన్, మండల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు రమణకు సత్కారం



ప్రజాశక్తి - భవానీ పురం : సీనియర్ జర్నలిస్టు యేమినేని వెంకట రమణ సేవలు నేటి జర్నలిస్టులకు ఆదర్శమని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ అన్నారు. ఉగాది ఉత్సవాలు సందర్భంగా యేమినేని వెంకట రమణను ఏపీఎంపీఏ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ 34 సంవత్సరాలుగా జర్నలిస్టుగా రాణిస్తున్న రమణను రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తించి ఒకసారి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ తరుపున, మరోసారి ఈ ఏడాదే అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా తెలుగు, సంస్కృత అకాడమీ తరుపున సన్మానించారని శ్రీరామ్ యాదవ్ గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు సంస్కృత సేవ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో "సామాజిక సేవా సామ్రాట్" బిరుదుతో సత్కరించారు. రచయితగా ఓ తెలుగు సాహిత్యం మాసపత్రికతో కాలమిస్టుగా రచనలు చేస్తూ ఎంతో గుర్తింపు పొందిన రమణను ఉగాది పురస్కారంతో సత్కరించామన్నారు. ఏపీఎంపీఏ రాష్ట్ర, నగర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర నాయకులు, సురేష్ బాబు, పసుపులేటి చైతన్య, ప్రశాంత్, తాళ్లూరి అనీల్ కుమార్, గుర్రం శ్రీనివాస్, కోట రాజా, నాగోతి శ్రీనివాసరావు (ఎన్ ఎస్ ఆర్), పిల్లా ఆనంద్, మానేపల్లి మల్లి, ఫణికుమార్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఏపీఎంపీఏ రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకట రమణ మాట్లాడుతూ తనకు ఇంతటి గౌరవం ఇచ్చి సత్కరించటం పట్ల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

యూనివర్సిటీ కార్యాలయం ప్రారంభం



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అత్యున్నతస్థాయి విద్యా ప్రమాణాలను అందిస్తున్న మార్వాడి యూనివర్శిటీ ప్రధాన కార్యాలయం లబ్బీపేటలోని గిరి సాయి అపార్టుమెంట్ నందు సోమవారం ఉదయం ప్రారంభించారు. యూనివర్శిటీ కార్యాలయాన్ని యూనివర్శిటీ ఫ్యాకల్టీ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్‌డీన్ డాక్టర్ ఆర్.శ్రీధరన్ ప్రారంభించారు. అనంతరం విలేకరలతో ఆయన మాట్లాడుతూ బిటెక్, మేనేజ్‌మెంట్, కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బ్యాచులర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ కోర్సులను అందిస్తున్నామని తెలిపారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో అత్యున్నతస్థాయి ప్రమాణాలతో యూనివర్శిటీ ఉందని ఎంతో మందికి విద్యను అందిస్తున్నామని తెలిపారు. తమ యూనివర్శిటీ కేవలం విద్యను అందించడమే కాకుండా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించి ఉపాధి కూడా కల్పిస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యున్నతస్థాయి వర్శిటీగా 23వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. తమ యూనివర్శిటీ నాక్ ఎ ప్లస్ గ్రేడ్‌ను పొందిందని తెలిపారు. నిపుణులైన అధ్యాపక సిబ్బందితో మంచి విద్యను అందిస్తున్నామని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో ఎక్కువ మంది విద్యార్థులు మార్వాడి యూనివర్శిటీ పట్ల ఆసక్తి కనపరుస్తున్నారని, ఈ విద్యా సంవత్సరంలో సుమారు 1,500 మంది విద్యార్థులు మార్వాడి వర్శిటీలో చదివేందుకు ఆసక్తి చూపుతున్నారని ఇప్పటికే 250 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. రాష్ట్రంలోప్రతి జిల్లాలోనూ యూనివర్శిటీ కార్యాలయం ప్రారంభించామని వీటి ద్వారా వర్శిటీ సమాచారాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్వాడి యూనివర్శిటీ ఎపి, అండ్ తెలంగాణ ఇన్‌ఛార్జి ఎన్.మహేంద్ర నాయుడు, పలువురు యూనివర్శిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు ఇంద్రకీలాద్రిపై ఉగాది కవి సమ్మేళనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా మంగళవారం సాయంత్రం 6.30 గంటల నుండి ఇంద్రకీలాద్రి ధర్మ పథం కళా వేదికపై ఆధ్యాత్మిక కవి సమ్మేళనం జరుగుతుందని కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామరావు సోమవారం తెలిపారు. ప్రకృతి, పరమేశ్వరి, వసంతం, ఋతు గమనం గురించి ప్రముఖ కవి పండితులు వివరిస్తారని, తెలుగు వారి సొత్తు అయిన కవి సమ్మేళనం విని తరించడానికి యాత్రికులందరికీ ఆహ్వానమని పలుకుతునట్లు తెలిపారు.


ప్రచారం చేస్తున్న టిడిపి అభ్యర్థి తంగిరాల సౌమ్య

అమరావతి అభివృద్ధే కూటమి లక్ష్యం

ప్రజాశక్తి - నందిగామ : జగన్మోహన్ రెడ్డి అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి, అరాచక పరిపాలనను ప్రజలు ఎవ్వరూ కోరుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే, టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య అన్నారు. పట్టణంలోని ఐదో వార్డులో సోమవారం ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ భవిష్యత్తులో విధ్వంసకర పాలన రాకుండా ఉండటమే ఎన్డీఏ కూటమి లక్ష్యం, అమరావతి అభివృద్ధి చెందితే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.

ఆస్తి పన్ను చెల్లింపునకు రాయితీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పురపాలక సంఘ మొదటి, రెండో అర్థ సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు వన్‌టైం సెటిల్మెంట్ పద్ధతిన ఏక మొత్తంలో చెల్లింపు చేసి 5శాతం రాయితీ పొందే సువర్ణ అవకాశం ఉందని, నందిగామ మున్సిపల్ కమిషనర్ కె. హేమమాలిని తెలిపారు. ఈ సదావకాశము ఈ నెల ఏప్రిల్ 30వ తేదీ లోపు పన్ను చెల్లించిన వారికి మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు (ప్రభుత్వ శెలవు దినములలో కూడా) పన్నులు కట్టించుకుంటారన్నారు.

పొత్తు పార్టీలను నమ్మే పరిస్థితి లేదు:ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - నందిగామ : పొత్తు పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని నందిగామ ఎమ్మెల్యే మ్నొండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలో పాత బస్టాండ్ ఏరియాలో వైసిపి శ్రేణులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ, ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో ఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను - ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుందన్నారు.


గడపగడపకూ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ

ఎర్రజెండా పోరాట ఫలితంగానే వేతనాలు పెంపు

- సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు • గన్నవరం నియోజకవర్గంలో వెంకటేశ్వరరావు ప్రచారం



ఉంగుటూరులో ప్రచారం నిర్వహిస్తున్న కళ్లం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గన్నవరం: ఎర్రజెండా పోరాట ఫలితంగానే ఉపాధి కూలీల వేతనం రోజుకు 26 రూపాయలు పెరిగిందని, రానున్న రోజుల్లో వేతనం రోజుకు రూ.500కు పెంచాలని ఉద్యమం చేస్తున్న ఎర్ర జెండాకు ఉపాధి కూలీలు అండగా నిలవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు పిలుపునిచ్చారు. గన్నవరం మండలం ముస్తాబాదలో సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు ఉపాధి కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఎండలో పని చేస్తున్న కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పనిచేసే చోట షామియానా ఏర్పాటు చేయాలని, మంచినీటి వసతి కల్పించాలని, పలుగు, పార వంటి పరికరాలు సరఫరా చేయాలని కూలీలు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఉపాధి కూలీల సమస్యలపై మొదట నుంచీ ఎర్రజెండా పోరాటం చేస్తూనే ఉందని చెప్పారు. ఏడాదిలో పని దినాలు 200 రోజులు కల్పించాలని, వేతనం రోజుకు రూ.600 వరకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రభుత్వం రూ.274 వేతనం ఇస్తుండగా ఆందోళన చేస్తే 26 రూపాయలు పెంచి రూ.300 ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీలు బిజెపితో బహిరంగంగా కూటమి కడితే, వైసిపి రహస్య ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ఈ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కూలీల కోసం పనిచేసే అభ్యర్థులకు ఓట్లు వేసి అండగా నిలవాలన్నారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు టివి లక్ష్మణస్వామి మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. భూముల నుంచి రైతులను, కౌలుదారులను బయటకు నెట్టి కార్పొరేట్ వ్యవసాయం చేసే ఆలోచన చేస్తుందన్నారు. అదే జరిగితే భూములన్నీ కార్పొరేట్ కంపెనీల చేతిలోకి వెళ్లిపోతాయని, రైతులు కూలీలుగా మారి ఆ భూమిలో పని చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కౌలు రైతుల సంఖ్య పెరుగుతున్న వారి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. పరోపక్క ఉపాధి కూలీలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, కళ్లం రాంబాబు, ఏసుదాసు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉంగుటూరు: మండలంలోని తుట్టగుంట, వెల్దిపాడు గ్రామాల్లో సిపిఎం నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్లం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు, కౌలు రైతుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంభిస్తోన్న బిజెపికి వ్యతిరేకంగా సిపిఎం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి, ఎ జ్యోతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్ కుమార్, మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, నాయకులు పిల్లి రాజారావు, మాగంటి సాంబశివరావు, పులి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



వైసిపి పాలనలో దళితులకు సంక్షేమం దూరం : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)
రాష్ట్రంలో దళితులకు సంక్షేమాన్ని దూరం చేసి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వారి ఉసురు పోసుకున్నడని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర విమర్శించారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక 19వ డివిజన్ లో ప్రచారం నిర్వహించి టిడిపి ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం టిడిపి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తే జగన్ రద్దు చేసి వారికి సంక్షేమాన్ని దూరం చేశారన్నారు. అనంతరం బందరుకోటలోని వంద మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు మాజీ కార్పొరేటర్ బచ్చుల అనిల్ ఆధ్వర్యంలో కొల్లు రవీంద్ర, జనసేన ఇన్చార్జి బండి రామకష్ణ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, బచ్చుల బోస్, మరకని పరబ్రహ్మం, దేవరపల్లి అనిత, అంజి, కొరియర్ శ్రీను, కల్పన, ఆరేపు సాయి తదితరులు పాల్గొన్నారు.

చెరువులు నింపేందుకు చర్యలు : కలెక్టర్



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కాలువల ద్వారా విడుదల చేసిన నీటిని జిల్లాలో అన్ని చెరువులు నింపుటకు పటిష్ట చర్యలు చేపట్టి, తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లో తమ ఛాంబర్ లో ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మత్స్య శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కాలువల ద్వారా విడుదల చేస్తున్న నీటిని తాగునీటి చెరువులు నింపుటకు తీసుకుంటున్న చర్యలు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారని అన్నారు. తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న కాలువ శివారు మండలాలు పెడన, కత్తివెన్ను, బంటుమిల్లి, మచిలీపట్నం రూరల్, నాగాయలంక, కోడూరు మండలాల్లో తాగునీటి చెరువులు నింపుటకు ప్రథమ ప్రాధాన్యత నివ్వాలన్నారు. పహార బందాలు కాలువల ద్వారా విడుదల చేస్తున్న నీటిని మధ్యలో ఆక్వా చెరువులకు అనధికార మోటార్లు ఏర్పాటు చేసి నీటిని మళ్లించడం అరికట్టాలని, శివారు ప్రాంతాలకు చేరేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా నీటిని మళ్లించినట్లు తెలిస్తే డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ కింద చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. తాగునీటి చెరువులను నూటికి నూరు శాతం నింపాలన్నారు. గ్రామాల్లో తాగునీటి చెరువులు నింపే బాధ్యత పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లదే అన్నారు. ఇప్పుడు తాగునీటి చెరువులు నింపుతున్నందున, మే నెలాఖరు వరకు తాగునీటికి సమస్య ఉండదన్నారు. ఈ సమావేశంలో డ్వామా పీడి జీవి సూర్యనారాయణ డిపిఓ నాగేశ్వర నాయక్, మచిలీపట్నం, గుడివాడ, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, బాలసుబ్రమణ్యం, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



కలెక్టర్‌ను కలిసిన ఎన్‌జిఒ నేతలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డికె బాలాజీని ఎపిఎన్జీఓస్ కృష్ణా జిల్లా శాఖ నాయకులు సోమవారం కలక్టర్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కలెక్టర్‌ను కలసిన వారిలో ఎపిఎన్జీఓస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వుల్లి కృష్ణ, ఎ. వెంకటేశ్వరరావు,కార్యవర్గ సభ్యులు ప్రకాష్, చెన్నకేశవరావు, లక్ష్మణ్ రావు, గౌరి, రమణ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన నవభారతి

మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు



ప్రజాశక్తి-గన్నవరం: ఉపాధ్యాయ వృత్తికి దాసరి నవభారతి వన్నె తెచ్చారని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. గన్నవరం చింతలపేట ఎంపీపీ స్కూల్లో ఎల్ఎఫ్ఎల్‌హెచ్ గా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన దాసరి నవభారతి అభినందన కార్యక్రమం సోమవారం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ మంచికి, మానవత్వానికి మారు పేరుగా నిలిచి, విద్యార్థులను ఎంతో అంకిత భావంతో నిబద్ధతతో భావి భారత పౌరులను తీర్చి దిద్దడంలో ఆమె ఎంతో కృషి చేశారని తెలిపారు. సమాజ అభివృద్ధికి ఎన్నో సేవాకార్యక్రమాల్లో ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తిలో 40 ఏళ్ల అంకితభావంతో పని చేసి జిల్లాస్థాయిలో ఉత్తమ టీచర్‌గా వివిధ సంస్థల నుండి అవార్డులు అందుకున్నారని తెలిపారు. గన్నవరం ప్రాంతంలో వికలాంగుల స్పందన మానసిక వికాస కేంద్రం ఏర్పాటు చేసి ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సేవలు అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, సెక్రెటరీ సంకాబత్తుల రజిత వెంకట్‌లకు అభినందనలు తెలిపారు. దాసరి నవభారతి మాట్లాడుతూ తన 40 సంవత్సరాల ఉపాధ్యాయ సర్వీస్‌లో పిల్లలు మధ్యలో గడపడం తనకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక నిపుణులు గన్నె వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగ సంఘం వైస్ చైర్మన్ జి.జయబాబు, గన్నవరం చింతలపేట ఉపాధ్యాయురాలు డిఎన్‌యస్ కుమారి, ఐకాన్ ఎడ్యుకేషనల్ అకాడమీ డైరెక్టర్ వీరబత్తిన అమల్‌దాస్, వేమూరి వేణు, బండి కిషోర్ కుమార్, బావిశెట్టి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి: ఉపాధి హామీ కార్మికులకు ఆన్లైన్ మస్తర్ విధానాన్ని రద్దు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొవ్వ మండల పరిధిలోని అవిరిపూడిలో ఉపాధి పనులను పరిశీలించిన ఆయన కార్మికుల సమస్యపై స్పందించారు. ప్రభుత్వం కూలీలకు ఏర్పాటు చేయవలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రాంతంలో కూలీలకు తాగునీరు, మజ్జిగ, టెంట్ ఏర్పాటు మండలంలో ఎక్కడా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వం రోజువారి వేతనం 300 రూపాయలు ఇవ్వాల్సిన 260 నుండి2 70 రూపాయల కన్నా ఎక్కువ రావడం లేదని కార్మికులు చెప్పినట్లు తెలిపారు. నెట్ అనుకూలంగా లేకపోవడంతో పని ప్రాంతం నుండి వేరే ప్రాంతంలోకి వెళ్లి మస్తర్ వేయించుకోవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ వచ్చి ఫోటోలు తీసి మస్తర్ వేసే వరకు ఉండటం వలన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. పని ప్రాంతంలోనే మేట్లు మస్తర్ వేయు విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

లారీ ఢీకొని వృద్ధురాలికి గాయాలు

ప్రజాశక్తి-గన్నవరం: సావరగూడెం పరిధిలో రహదారిపై సోమవారం జరిగిన ప్రమాదంలో ఓ వృద్ధురాలికి తీవ్ర గాయాలు అయ్యాయి. సావర గూడెం గ్రామానికి చెందిన కూలీలతో వెళుతున్న ట్రాలీ ట్రాక్టర్ ను ఓవర్ టేక్ చేస్తూ ఓ క్వారీ లారీ ఢీ కొట్టింది. ట్రాక్టర్ పై ఉన్న నీలపాల నాగేశ్వరమ్మ (65) రెండు కాళ్లు విరిగిపోయాయి. మరో ముగ్గురు మహిళలకు స్వల్ప గాయాలు తగిలాయి. వద్ధురాలిని చికిత్స నిమిత్తం పిన్నమనేని ఆసుపత్రిలో చేర్పించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ధాన్యం కొనుగోలు చేయాలని వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి: కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ కోరారు. మాసులు చేసి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని రైతులతో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం చల్లపల్లి తాసిల్దార్ సుమతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ప్రభుత్వం ఆర్బికేల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిలిపివేసిందని తెలిపారు. చల్లపల్లి మండల పరిధిలో 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కల్లాల్లో మిగిలిందని పేర్కొన్నారు. ఆర్‌బికేల ద్వారా కొనుగోలు నిలుపుదల చేయడంతో రైతులు తమ ధాన్యాన్ని మిల్లర్లకు అమ్ముకుంటే తక్కువ ధరకు తీసుకుంటున్నట్లు వివరించారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఆర్బికేల ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, నియోజకవర్గ అధ్యక్షులు వేమురి రత్నగిరి రావు, రైతు నాయకులు హనుమానుల సాయిబాబు, కొల్లూరి శ్రీధర్, నక్క శ్రీనివాసరావు, మొహమ్మద్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (SPL JUDGE TRAIL OF OFFIENCES AGAINST WOMEN) COURT AT KHAMMAM
M.A.T.O.P. No. 11/2023

బిట్వీన్ :
కొప్పుల తిరుపతమ్మ మరియు ఇతరులు
... క్లయిమ్ పిటీషనర్స్
మరియు
మందా శ్రీను మరియు ఇతరులు... రెస్పాండెంట్స్

నోటీసు

ఆర్4 : కొండూరు మరియమ్మ, భర్త : భూషణం, వయస్సు : మేజర్, వృత్తి : నిల్, నివాసం : దుందిరాలపాడు గ్రామం ఆఫ్ గంపలగూడెం మండలం, కృష్ణాజిల్లా, ఎ.పి.

పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్, రెస్పాండెంట్ నెం. 4 అయిన మీపై మోటార్ వాహన ప్రమాద నష్టపరిహారం కొరకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట దావా దాఖలు పరిచినారు. ఇట్టి దావాలో మీ హాజరు కొరకు ది. 12-4-2024న వాయిదా వున్నది. మీరు ఆ రోజున స్వయంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ ది. 12-4-2024న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)

మల్లెంపాటి అప్పారావు,
న్యాయవాది, ఖమ్మం.
సెల్ : **98486 76547**

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 9వ నెంబర్ జిల్లా జడ్జి కోర్టులో
GWOP 15/2024

In the matter of custody of Minor
1) Tatapudi Ananita- Age 11 years
2) Tatapudi Sanhita - Age 9 years
ముత్యాల శిరీష .... Petitioner
Vs.
తాతపూడి సాల్మన్‌రాజు, S/o. జక్కయ్య, D.No. 30/63, Malakapatnam, మచిలీపట్నం. JCJC-Bandar ......Respondent

పై నెంబరులో మైనర్స్ అయిన Anahitha and Sanihita గార్డియన్‌గా పై నెంబరు పిటీషనర్ అయిన ముత్యాల శిరీష గారిని నియమించుటకు మరియు సదరు మైనర్స్‌ను రెస్పాండెంటు అయిన తాతపూడి సాల్మన్‌రాజు నుండి పై పిటీషనర్ అయిన ముత్యాల శిరీషకు కస్టడీ ఇప్పించవలసినదిగా పై నెంబరు గల ఓ.పి.ని పై కోర్టులో దాఖలు చేయడమైనది. కావున సదరు పిటీషన్‌పై ఎవరికైనను అభ్యంతరములు వున్న యెడల ది. 25-4-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరయి ఆక్షేపణలు తెలియపరచు కొనవలెను. లేనియెడల ఎట్టి అభ్యంతరములు లేవని ఎంచి తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 25-4-2024

Kumpati Prasad, M.A., M.Phil., LL.B.,
Petitioner తరఫున అడ్వకేటు
Cell : 9290486417, 9032111417
మచిలీపట్నం.
ది. 8-4-2024

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 277 of 2021

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Balli Nageswara Rao**
and 9 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Balli Nageswara Rao,** S/o **Kotaiah,** Occ: Head Constable., R/o D.No.37-7-5, Yallati Anjaneyulu Street, Badava Pet, Vijayawada-520010.
Opp-3. **Dasi Sanjeeva Kumar,** S/o **Yesudaya,** Occ: Head Constable., R/o. D.No: 1-3/4-172, Vidya Dara Puram, Vijayawada-520012.
Opp-6. **Kavati Siva Lingaiah,** S/o **Koteswara Rao,** Occ: Police Constable., R/o. D.No: 5/4, Srinivasa Apartment, Koravari Street, Balaji Nagar, Vijayawada-520013.
Opp-9. **Tamma Nagarjuna Reddy,** S/o **Subba Reddy,** Occ: Business., R/o. D.No: 12-600, Muncipal Hospital, Sundaraiah Nagar, Tadepalli, Guntur District-522501.
Opp-10. **Tamma Subba Reddy,** S/o **Anji Reddy,** R/o. D.No: 12-600, Muncipal Hospital, Sundaraiah Nagar, Tadepalli, Guntur District-522501.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే26-04-2024దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, విజయవాడ.
IA No. 1200 of 2023 in O.S. No. 466 of 2015

Between
గుంటుపల్లి జయశ్రీ ....వాది
అండ్
మొవ్వ నిరోష .... ప్రతివాదులు

మొవ్వ నిరోష, భర్త : గోపాలకృష్ణ, వయస్సు 36 సంllలు, నివాసం : కేరాఫ్ వల్లూరిపల్లి వెంకటేష్, మహాలక్ష్మి టవర్స్, డి-బ్లాక్, ఫ్లాట్ నెం.102, కార్తికేయ సూపర్ మార్కెట్ ప్రక్కన, తాడిగడప, విజయవాడ-521134. .... ప్రతివాది

మీరు పై పిటీషన్‌లో ప్రతివాది అయివున్నారు. పై దావా మీ హాజరు కొరకై ది. 18-4-2024వ తేదీన వాయిదా అయివున్నది. ది. 18-4-2024న మీరు స్వయంగా గానీ, లేదా న్యాయవాది గారి ద్వారా గానీ ఉదయం 10-30 గం.లకు మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, విజయవాడ నందు హాజరు కావలయును. లేనియెడల, పై పిటీషన్ మీ పరోక్షములో తీర్మానం చేయబడును. ఈ నోటీసు మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, విజయవాడ వారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయటమైనది.

వాయిదాతేది : 18-4-2024
కోర్టువారి ఉత్తర్వుల మేరకు
సుంకర రాజేంద్రప్రసాద్,
విజయవాడ **న్యాయవాది,**
ది. 6-4-2024 **ఫోన్ : 98481 27375**

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA
E.P. No. 404/2022 in A.C.P. No. 127/2016

Between :
Shriram Chits (Pvt) Ltd;, One town Branch, Vijayawada .... DHr.
And
Shaik Tajudheen & Others .... J.Dr.

To,
JDr No.2 : K.Soloman S/o Sangeetha Rao, Hindu, aged about 46 years, Occupation : Employee, Designation : Tech-II Dept : Mechanical, SC Railway in Vijayawada, D.No. 19-14/1-198, Old Raja Rajeswari Peta, Vijayawada.
JDr No.3 :T.Koti Ratna Kanaka Durga Vara Prasad, S/o Raghava Rao, Hindu, aged about 49 years, Occupation, Employee. SC Rly, D.No.1-27, Nagapuram, Vijayawada.
JDr.No.4 : Kommu Anil Kumar, S/o Chinna Ashirvadam, Hindu, aged about 34 years, Occupation : Employee : S.C.Railway, D.No. 19-14/1-167, Old Masjid Back Side, Old Raja Rajeswari Pet, Vijayawada.

పై నెంబరు E.P.లో D.Hr Company వారు JDrs 2 to 4 పై Decree బాకీని ఖర్చులతో రాబట్టు కొనుటకు U/or R21 Rule 22 CPC ప్రకారం దాఖలు చేయగా అందుపై E.P. లో 2 to 4 JDR కు U/or R21 Rule 22 CPC ప్రకారం నోటీసులు నిమిత్తం ది. 2-5-2024న కోర్టువారు వాయిదాగా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు 2 to 4 JDr పై కోర్టువారు ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియపరచటమైనది.

వాయిదాతేది : 2-5-2024
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వేమూరి రవిశంకర్,
అడ్వకేట్, విజయవాడ-2.

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 29 of 2021

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Badugu Seshagiri Babu**
and 6 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Badugu Seshagiri Babu,** S/o **Sobhanachalam,** Occ: G.R Colour Lab, Vijayawada., R/o D.No. 1-130, Pathapadu -521212, Vijayawada, Krishna District.
Opp-5. **Ankem Krishna Rao,** S/o **Venkaiah,** Occ: Business., R/o D.No. 40-27-93/3, Sneha Latha Towers, 2nd Floor, Plot No.8, N.I.R Circle Patamata - 520010, Vijayawada, Krishna District.
Opp-7. **Badugu Usha,** S/o **Seshagiri Babu,** Occ: House Wife., R/o D.No. 1-130, Pathapadu, Nunna - 521212, Vijayawada, Krishna District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే26-04-2024దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

నెలాఖరు వరకే పన్నుల చెల్లింపులపై 5 శాతం రాయితీ

ప్రజాశక్తి-విజయవాడ : ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల చెల్లింపులపై ఐదు శాతం రాయితీ గడువు ఈ నెలాఖరు వరకు మాత్రమే ఉందని, ఈ సదవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులపై ప్రభుత్వం వారు ఇచ్చిన ఐదు శాతం రాయితీ అవకాశాన్ని నగరంలోని అన్ని క్యాష్ కౌంటర్లు అన్ని పని దినాలతోపాటు సెలవు రోజుల్లోనూ పని చేస్తాయని తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT ELURU
I.A. 450/2023 in I.A 300/2021 in O.S. 240/2013

Between :
1) Dudigam Lakshmi Sujatha (died)
2) Kondapalli Kamala Kalindini & 2 others
... Petitioners/ Plaintiffs
AND
1) Dudigam Balamma (died)
2) Dudigam Srinivas & others
..... Respondents

To,
1) Narasapurapu mallikarjuna Babu, S/o Late Sivarambabu .... Respondent No.7
2) Ulluri Bhavani, W/o Koppeswara Rao, ... Respondent No.8
3) Narasapurapu Sirisha, D/o Late Siva Rambabu .... Respondent No.9
4) Narasapurapu Kalpana, W/o Late Durga Prasad Babu .... Respondent No.10
5) Narasapurapu Visweswara Babu S/o Durga Prasad Babu .... Respondent No.11
6) Narasapurapu Nikhileswara Babu S/o Durga Prasad Babu, aged about 12 years, student, Being minor rep by his mother N. Kalpana, W/o Durga Prasad Babu .... Respondent No.12

all are i.e. Respondent No. 7 to 12 are Resident of Plot No. TF4, Radha Krishna Residence, Opp. Autonagar Gate, Auto Nagar, Vijayawada, NTR District.

పై నెంబరు Final Decree Petition అనగా IA 300/2021యందు ఇందలి 1st Petitioner/ Plaintiff అయిన Dudigam Lakshmi Sujatha గారు చనిపోయినందున ఆమెకు లీగల్ వారసులు అయిన మీరు అనగా IA 450/2023 Petition యందు Respondent No.7 to 12, మీరు ఇందలి మిగిలిన Petitioners / Plaintiffsనకు IA 300/2021 final decree పొందుటకు గాను మీ యొక్క సహకారంలు అందించక పోవటం వలన మిమ్ములను పై తెలిపిన IA 300/2021 లో respondents 7 to 12 పార్టీలుగా implead చేయమని IA 450/2023 అను పిటీషన్‌ను పై తెలిపిన కోర్టు యందు ఇందలి Plaintiffs దాఖలు చేసియున్నారు. అట్టి Petition గురించి పై కోర్టు నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు మీకు పంపించినను తీసుకొనక కావాలనే కాలయాపన చేయుచున్నారు. యిట్టి స్థితిలో పై నెంబరు పిటీషన్ ది. 22-4-2024వ తేదీనకు మీ యొక్క appearance కొరకు వాయిదా అయివున్నది. కావున మీరు పై తెలిపిన కోర్టు యందు ఉదయం 10-30 గం.లకు ప్రత్యక్షంగా గానీ, లేదా అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరు కాగలరు. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించబడును.

వాయిదాతేది: 22-4-2024
పై కోర్టువారి అనుమతితో
I.Subrahmanyeswara Rao,
Advocate,
D.No. 23-23-46A, SivaRao Street,
satyanarayana puram, Vijayawada.
విజయవాడ **ph : 9291530307.**
ది. 5-4-2024

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 234 of 2021

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at central bank upstairs, railway road, Kavali, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Shaik Masthan Bee**
and 4 Others ... Opponents.

Notice

To,
Opp-2. **Mamidi Suneetha Kumari,** W/o **M. Dayanada Raju,** Occ: Matron Railway Hospital, Vijayawada., Resident at D.No: 23-8/1, Sai Puram Colony, Gollapudi, One Center, Vijayawada, Krishna District.
Opp-3. **Ambothu Jamuna Bhai,** W/o **A.Naik,** Occ: Attender in Railway Hospital in Vijayawada., Resident at Railway Quarter No.154/1, Railway Colony, Ghollapudi, One Center, Vijayawada, Krishna District.
Opp-5. **Koppala Surya Prakasa Rao,** S/o **Sangeetha Rao,** Occ: Attender in Railway Hospital, Vijayawada., Resident at D.No: 9-90, Boddukai Center, Goccapudi, Vijayawada, Krishna District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే26-04-2024దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT ELURU
I.A. 451/2023 in I.A 300/2021 in O.S. 240/2013

Between :
1) Dudigam Lakshmi Sujatha (died)
2) Kondapalli Kamala Kalindini & 2 others
... Petitioners/ Plaintiffs
AND
1) Dudigam Balamma (died)
2) Dudigam Srinivas & others
..... Respondents

To,
Narasapurapu Kalpana, W/o Late Durga Prasad Babu, R/o Plot No. TF4, Radha Krishna Residence, Opp. Autonagar Gate, Auto Nagar, Vijayawada, NTR District.
... Respondent No.10

పై నెంబరు Final Decree Petition అనగా IA 300/2021యందు ఇందలి 1st Petitioner/ Plaintiff అయిన D. Lakshmi Sujatha గారు చనిపోయినందున ఆమెకు లీగల్ వారసులు అయిన మీరు అనగా Respondent No.7 to 12లు ఇందలి మిగిలిన పై తెలిపిన Petitioners / Plaintiffs నకు final decree పొందుటకు సహకరించనందున మిమ్ములను ఫార్మల్ రెస్పాండెంట్స్ గా implead చేయమని సదరు Plaintiffs IA 450/2023 అను ఒక పిటీషన్‌ను దాఖలు చేసియున్నారు. ఇట్టి స్థితిలో యిందలి 10వ రెస్పాండెంట్ అయిన మీరు ఈ యొక్క పిటీషన్ అనగా IA 450/2023 లో రెస్పాండెంట్ నెం.12నకు తల్లిగారు అయివున్నారు. మరియు రెస్పాండెంట్ నెం.12 యొక్క వయస్సు 12 సంవత్సరాలు అగుట వలన మరియు తను మైనరుగా వున్నందున మిమ్ములను తనకు గార్డియన్‌గా అపాయింట్ చేయమని IA 451/2023 అను పిటీషన్‌ను ఇందలి Plaintiffs పై తెలిపిన కోర్టు యందు దాఖలు చేసియున్నారు. అట్టి పిటీషన్ గురించి మీకు పలుమార్లు కోర్టు నుండి నోటీసులు పంపించినను తీసుకొనకుండా కావాలనే కాలయాపన చేయుచున్నారు. యిట్టి స్థితిలో పై నెంబరు పిటీషన్ దావా ది. 22-4-2024వ తేదీనకు వాయిదా అయివున్నది. కావున మీరు తెలియజేయుచున్నారు. కావున మీరు పై తెలిపిన కోర్టు యందు ఉదయం 10-30 గం.లకు ప్రత్యక్షంగా గానీ లేక అడ్వకేటుగారి ద్వారా గానీ హాజు కాగలరు. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించబడును.

వాయిదాతేది: 22-4-2024
పై కోర్టువారి అనుమతితో
I.Subrahmanyeswara Rao,
Advocate,
D.No. 23-23-46A, SivaRao Street,
satyanarayana puram, Vijayawada.
విజయవాడ **ph : 9291530307.**
ది. 5-4-2024

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 278 of 2021

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Kankipati Sri Harish Kumar**
and 3 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Kankipati Sri Harish Kumar,** S/o Late **Venkata Krishnarjuna Rao,** Occ: Business., R/o D.No.23-10-13A, Purushotham Street, Sathya Narayana Puram, Vijayawada-520011.
Opp-3. **Chinnabathini Vardhana Rayulu,** S/o **Michael,** Occ: Junior Assistant., R/o. D.No: 46-3-36/1, Amali Building Near Ambedkar Statue, Bethelehem Nagar, Gunadala, Vijayawada-520004.
Opp-4. **Kankipati Lakshmi Kumari,** W/o Late **Venkata Krishnarjuna Rao,** Occ: House Wife, R/o. D.No: 23-10-13A, Purushotham Street, Sathya Narayana Puram, Vijayawada-520011.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే26-04-2024దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

CHANGE OF NAME

I, **DURGA SRIDEVI MALLA (old name),** Residing at D.No.76-16-11/4A, Nandhan Nilayam, Sri Lakshmi Nagar Colony, Vidyadharapuram,Vijayawada NTR Dist. My Name has been changed to **DURGA DEVI BUDIREDLA** (new name).Here after my name is known as **DURGA DEVI BUDIREDLA.**

CHANGE OF NAME

I, **YADLURI NARASIMHA SWAMI (old name)**Residing of SF-5, A-Block, Aravalli Residency,Chalasani Nagar, Kanuru,Vijayawada,Krishna Dist. My Name has been changed to **YEDLURI NARASIMHA SWAMY (new name).** Hereafter my name is known as **Yedluri Narasimha Swamy.**

<u>పబ్లిక్ నోటీసు</u>

In the Court of the Junior Civil Judge at Kaikalur
O.S. No. 136/2019

Between:
Vanukuru Naga Venkata Ravi Kumar ***...Plaintiff***
AND
1) Chiruvolu Srinivasa Kumar
2) Dittakavi Venkata Satya Prasanna Lakshmi
3) Maddali Suseela ***...Defendants***

To:
D-1: Chiruvolu Srinivasa Kumar, S/o. late Venkata Subba Rao, D.No. 23-25-1/16, Satyanarayanapuram, Vijayawada, Vijayawada PJCJC.

పై నెంబరు దావాను వాది ప్రతివాదులపై Specific Performance of Contract of Sale dated: 20-08-2012 నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ ప్రతివాదికి కోర్టు నుండి ఎన్నిసార్లు దావా సమన్లు మరియు ఐ.ఎ. నెం. 10/2021 మరియు ఐ.ఎ. నెం. 11/2021 రులలో నోటీసులు పంపిననూ 1వ ప్రతివాది పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు మరియు ఐ.ఎ. నెం. 10/2021 మరియు ఐ.ఎ. నెం. 11/2021 రులలో నోటీసులు అమలుకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఉత్తర్వులు ప్రకారం మీరు **ది. 08-05-2024వ తేదీన ఉదయం 10.30 గంllలకు** పై కోర్టు నందు స్వయముగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి ఉత్తర్వులు పొందబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది: 08-05-2024

శ్రీ జి.ఉదయ్ శంకర్
శ్రీ పి.పవన్‌కాంత్
వాది తరపు న్యాయవాదులు
సెల్: 9490339161

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 279 of 2021

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Mannam Veneeth**
and 3 Others ... Opponents.

Notice

To,
Opp-3. **Sarampati Raghuveer,** S/o **Pandu Ranga Vittal,** Occ: Employee., R/o D.No.5-6-59/89-10B, Back Side of Sai Ram Theatre, Tammina Krishna Street, Vijayawada-520001.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే26-04-2024దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

హక్కుల కోసం సిపిఎం కృషి

ఎన్నికల ప్రచారంలో జిల్లా కార్యదర్శి నరసింహారావు



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి నరసింహారావు

ప్రజాశక్తి-ఉంగుటూరు

కార్మిక, కర్షక, ప్రజా హక్కుల కోసం పోరాడేది సిపిఎం మాత్రమేనని కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అన్నారు. సోమవారం గన్నవరం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు గెలుపు కోసం జరుగుతున్న ప్రచారంలో భాగంగా మండలంలోని వెన్నూతల గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నరసింహారావు మాట్లాడుతూ 2005లో కమ్యూనిస్టుల సహకారంతో ఏర్పాటైన యుపిఎ ప్రభుత్వానికి కనీస ఉమ్మడి కార్యక్రమంలో (కామన్ మినిమం ప్రోగ్రాం) భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేయించిన ఘనత ఎర్రజెండాకే దక్కుతుందన్నారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసే ఎర్రజెండాను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కళ్లం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజలపై భారాలు వేస్తూ ఆ భారాలను ఏ మార్చే విధంగా సంక్షేమ పథకాలతో మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. దానికి ఉదాహరణే ఉపాధి హామీ పథకం కూలి అని, కనీసంగా 600 అమలు చేయాలని అనేక సందర్భాల్లో పలురకాలుగా పోరాటాలు సిపిఎం చేసిందని, ఎన్నికల నేపథ్యంలో వైసిపి 26 రూపాయలు పెంచి చేతులు దులుపుకుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ జ్యోతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్ కుమార్, వెన్నూతల గ్రామ సర్పంచ్ టివి రామ్మోహన్ రావు, సిపిఎం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, మండల నాయకులు పిల్లి రాజారావు, సలీం తదితరులు పాల్గొన్నారు.


11న వైసిపిలోకి బూరగడ్డ?

ప్రజాశక్తి-పెడన: ఈ నెల 11వ తేదీన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ వైసిపిలో చేరనున్నట్లు సమాచారం. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఆయన కార్యకర్తలు, సన్నిహితులు, బంధువులతో చర్చలు జరపడంతో వారి ఆలోచనల మేరకే పార్టీ మారుతున్నారని తెలుస్తోంది. టిడిపి, జనసేన, బిజెపిలో ఉమ్మడి శాసనసభ అభ్యర్థి టికెట్ ఆశించిన బూరగడ్డకు సీటు దక్కకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.

ఎన్నికల ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సి విజిల్ యాప్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై పౌరులు ఫిర్యాదు చేసిన వంద నిమిషాల్లో పరిష్కార చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ డికే బాలాజీ అన్నారు.జిల్లా కలెక్టర్ సోమవారం డీఈవో ఆఫీసు ఆవరణలో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పరిశీలన కేంద్రం సందర్శించారు. ఈ కేంద్రం బయట బోర్డుపై ప్రదర్శించిన సేవల వివరాలు కలెక్టర్ పరిశీలించారు. సి విజిల్ లో అప్పుడే అందిన ఫిర్యాదు కలెక్టర్ పరిశీలించి, దాని పరిష్కార విధానం గమనించారు. సివిజిల్లో ఫిర్యాదు అందిన వెంటనే ఉల్లంఘన జరిగిన ప్రదేశంలో ఎఫ్ ఎస్ టి టీమ్ కు సమాచారం అందించడం జరుగుతుందని, వెంటనే ఎఫ్ ఎస్ టి టీము జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం కలిగిన వాహనంలో బయలుదేరి ఉల్లంఘన జరిగిన ప్రదేశాన్ని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఎఫ్ ఎస్ టి వాహనాల జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం డిస్ప్లే లో కలెక్టర్ పరిశీలించారు. 1950 కాల్ సెంటర్, 24/7 కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 2525330 కు వచ్చిన ఫిర్యాదులు, నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

జనసేన పటిష్టతకు కృషి : బుద్ధప్రసాద్



ప్రజాశక్తి-అవనిగడ్డ: నియోజకవర్గంలో జనసేన పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని మాజీ సభాపతి అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం రాత్రి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అవనిగడ్డలోని వెంకటేశ్వరరావు ఇంటి సమీపంలో జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తానిప్పుడు జనసైనికుడునని టిడిపికి రాజీనామా చేశానని తెలిపారు టిడిపికి త్వరలో నూతన ఇంచార్జ్ వస్తారని నియోజకవర్గ జనసైనికులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా జనసైనికులు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, బాధర్ల లోలాక్ష నాయుడు, మండలి వెంకట్రాం, యాసం చిట్టిబాబు పాల్గొన్నారు.

అవనిగడ్డ జనసేన సీటును మండలి బుద్ధప్రసాదుకు కేటాయించడంతో అసంతృప్తికి గురై పార్టీ పదవికి రాజీనామా చేసిన రాయపూడి వేణుగోపాలరావును మండలి బుద్ధ ప్రసాద్ సోమవారం కలిశారు. పార్టీని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని, పార్టీకి అండగా ఉండాలని కోరుకుంటూ తన సహకారం ఎప్పుడు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాదను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, మండలి వెంకట్రామ్, ఆళ్లమల్ల చందుబాబు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం కేసులో పురోగతి శూన్యం..!

ప్రజాశక్తి-మోపిదేవి: బాలిక అదృశ్యమైన సంఘటన జరిగి పక్షంరోజులు కావస్తున్నా పురోగతి కనిపించడం లేదు. మోపిదేవి మండలానికి చెందిన బాలిక గత నెల 23వ తేదీ రాత్రి నుంచి కనిపించకుండా పోయింది. బాలిక తల్లి మరుసటి రోజు సంబంధిత పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. అండదండలున్న ఓ వ్యక్తి తమ పిల్లను కిడ్నాప్ చేసి ఉండవచ్చన్న అనుమానాన్ని సదరు ఫిర్యాదులో వ్యక్తం చేశారు. పలు కీలకమైన కేసులను గంటల వ్యవధిలోనే చేధిస్తున్న పోలీసులు బాలిక అదృశ్యమైన సంఘటన జరిగి రెండు వారాలు గడుస్తున్నా ఎటువంటి పురోగతి సాధించింది లేదు. దీనిపై మోపిదేవి ఎస్ఐ వీర వెంకట సత్యనారాయణను ప్రజాశక్తి వివరణ కోరగా మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బాలిక అదృశ్యం అయిన ఘటనపై తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాలిక ఆచూకీ కోసం తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి ఆచూకీ లభించలేదని తెలిపారు.

నగదు స్వాధీనం

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌రావు, ఎస్ఐ సందీప్, ఎస్సై-2 తాతాచార్యులు, పోలీస్ సిబ్బంది మరియు కంకిపాడు గ్రామ శివారులో సెయింట్ మేరీస్ స్కూల్ వద్ద సోమవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కోడూరు మండలం ఊటగుండం గ్రామానికి చెందిన పేరుబోయిన గోపీచంద్ వద్ద రూ. 2,94,650, అయానా ఫంక్షన్ హాల్ వద్ద జరిపిన తనిఖీలో గోసాల గ్రామానికి చెందిన కాటూరి వెంకట వరప్రసాద్ వద్ద రూ. 1,30,600 నగదును గుర్తించారు. వాటికి సరైన పత్రాలు చూపకపోవడంతో నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.

డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తాం : రాము

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గ్రామీణ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తానని గుడివాడ ఉమ్మడి కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము హామీ ఇచ్చారు. బాబు షుఉరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం అంబేద్కర్ నగర్, మంచి నీటి చెరువు ఏరియా, చంద్రన్న కాలనీ, జగనన్న కాలనీ, నీలకంఠేశ్వరపురం ఏరియాలో రాము ప్రచారం జరిగింది. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని సూపర్ సిక్స్ మేనిఫెస్టో ను ప్రజలకు వివరించారు. ప్రతి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, జంగం మోహన్ రావు, పొట్లూరి రవి, పోలవరం వెంకట్రావు, వల్లభనేని రంగబాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సమస్యలు పరిష్కారం : శ్రీరామ్మూర్తి



ప్రజాశక్తి-కోడూరు: కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రవేశపెట్టిన తొమ్మిది గ్యారెంటీ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్లోనూ, అవనిగడ్డ లోను కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని అవనిగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అందె శ్రీరామ్మూర్తి అన్నారు. సోమవారం కోడూరు మండల పరిధిలోని మాచవరం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా అందె శ్రీరామ్మూర్తి పాల్గొని కార్యకర్తలకు సలహాలు, పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల అధ్యక్షులు దిడ్ల రాఘవరావు, స్పోక్స్ పర్సన్ కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందె శ్రీరామ్మూర్తి అవనిగడ్డ, నాగాయలంక మండలాల్లోని పలు గ్రామాలలో ప్రచార సన్నాహక సమావేశాలు నిర్వహించారు. మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామంలో సోమవారం మండల అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు, ఎం.కోటేశ్వరమ్మలతో ప్రజలను కలిశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని, అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.

ఉపాధి కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: మండలంలోని కనకవల్లి గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కార్మికులకు కనీసం మంచినీటి సౌకర్యం కూడా ప్రభుత్వం కల్పించలేకపోయిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సేలం ప్రకాష్‌రావు అన్నారు. సోమవారం ఉపాధి కూలీలతో మాట్లాడడానికి కనకవల్లి గ్రామాన్ని సందర్శించి అక్కడ పరిస్థితులపై మీడియాతో మాట్లాడారు. కూలీలు ఉపాధి పని చేయడానికి మూడు కిలోమీటర్ల దూరం నడవవలసి వస్తుందని అంత దూరం వెళ్లి పని చేసినప్పటికీ మంచినీటి సౌకర్యం కూడా కల్పించడం లేదని అన్నారు. ఉపాధి కూలీలు మండుటెండలో పనిచేస్తుంటే కనీసం టెంట్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం లేదని అన్నారు. జనవరి, ఫిబ్రవరి మాసాలకు వేతనాలు ఇంతవరకు రాలేదన్నారు.

నగదు చోరీ

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలోని యూనియన్ బ్యాంకులో రూ.50 వేలు డిపాజిట్ చేసేందుకు వెళ్లిన వద్ధురాలు నుండి డిపాజిట్ చేస్తానని నమ్మించి నగదు చోరీ చేసిన సంఘటన సోమవారం సంచలనం సృష్టించింది. వాకాకష్ణకుమారి తన మనవరాలితో కలిసి బ్యాంకులో డిపాజిట్ చేసేందుకు వెళ్లగా గుర్తు తెలియని ఓ ఆగంతకుడు తాను డిపాజిట్ చేస్తానని వారి వద్ద నుండి నగదు తీసుకొని పరారైనట్లు బాధితురాలు తెలిపింది. ఈ మేరకు ఎస్సై జి రమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-కోడూరు: ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని కోడూరు ఎస్సై పి శిరీష కోరారు. సోమవారం కోడూరు ప్రధాన సెంటర్లో వాహనదారులకు గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలకు లోబడి రూ.50 వేలు పైచిలుకు నగదు తీసుకు వెళ్లేవారు తప్పనిసరిగా సంబంధిత ఆధారాలను చూపించాలని తెలిపారు. వాహనదారుల వద్ద తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని లేకుంటే చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

భార్యను చంపిన భర్త

ప్రజాశక్తి-గుడివాడ: అనుమానంతో ఓ భర్త తన భార్య హత్య చేసిన సంఘటన ఇది. గుడివాడ ఒకటవ పట్టణ పోలీసుల కథనం ప్రకారం గుడివాడ పట్టణంలోని దనియాలపేటకు చెందిన కల్లేపల్లి శంకర్‌కు కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామానికి చెందిన దేవి(32)తో గత 12 ఏళ్ల క్రితం పెళ్లి జరిగింది. శంకర్ ఇస్త్రీ చేసుకుంటూ, మృతురాలు దేవి పలు ఇళ్లలో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవారు. అయితే గత రెండు నెలలుగా నిందితుడి భార్య వేరే వారితో ఫోన్‌లో మాట్లాడుతుందనే అనుమానంతో గొడవలు జరుగుతూ ఉండేవి. ఈనెల 7వ తేదీ సాయంత్రం శంకర్ బయటకు వెళ్లి వచ్చి భార్య దేవితో వాగ్వాదానికి దిగాడు. ఈ నేపథ్యంలో లో మాటా మాటా పెరిగి భార్య పీక పిసికి వేయడంతో ఊపిరాడక దేవి అక్కడికక్కడే మృతి చెందింది. వీరికి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న 1-టౌన్ సిఐ ఇంద్ర శ్రీనివాస్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల విధులపై అధికారులకు శిక్షణ



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రానున్న ఎన్నికలు సజావుగా జరగాలంటే సెక్టోరల్ అధికారులు, ఏ ఎల్ ఎం టి ల భుజస్కందాలపై గురుతర బాధ్యత ఉందని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు సోమవారం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో సాధారణ ఎన్నికల సందర్భంగా సెక్టోరల్ అధికారులు, ఎఎల్ఎంటిలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరగాలంటే ఎన్నికల అధికారులకు నాణ్యత గల శిక్షణ ఇవ్వడం చాలా ముఖ్యమన్నారు .ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు సాంకేతికంగా ఎలా పనిచేస్తాయో, మాదిరి పోలింగ్ ఎలా చేయాలో మౌఖికంగా చెప్పినప్పుడు తెలుసుకోవడమే కాకుండా ప్రాక్టికల్ గా చేతులతో స్వయంగా కూడా చేసి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. స్టాచుటరి, నాన్ స్టాచుటరి కవర్లు అందుకు సంబంధించిన పత్రాలు ఏమిటో స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. వారు ప్రిసైడింగ్ అధికారులు ఇతర సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చే సమయంలో సరైన రీతిలో శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల్లో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది అందరూ నిష్పక్షపాతంగా వారికి అప్పగించిన విధులను నిర్వహించాలన్నారు. ఏదేని అనుకోని సంఘటనలు జరిగినప్పుడు వెంటనే ఆ విషయం ఉన్నతాధికారులకు తప్పనిసరిగా తెలియచేయాలన్నారు. రిటర్నింగ్ అధికారులకు, ప్రిసైడింగ్ అధికారులకు మధ్య వారధిగా సెక్టోరల్ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా
10 నుండి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - వీరులపాడు : ఎర్రుపాలెం మండల పరిధిలోని అయ్యవారిగూడెంలో అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా రక్షణ గిరి యూత్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర స్థాయి కబడ్డీపోటీలు నిర్వహించనున్నట్లు నిర్వహణా కమిటీ తెలిపింది. ఈ నెల 10వ తేదీ బుధవారం నుండి 12 వ తేదీ శుక్రవారం వరకు సాయంత్రం 3 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు డే అండ్ నైట్ మ్యాచ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీలో ప్రథమ బహుమతిని రూ.40 వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలు, తృతీయ బహుమతి బహుమతి రూ.20వేలు, చతుర్ధ బహుమతి రూ.10వేలు, పంచమ బహుమతి రూ.5 వేలు, షష్టిమ బహుమతి రూ.4 వేలు ఉంటుందన్నారు. పాల్గొనేవారికి ఉచిత భోజనంతో పాటు షెల్టర్ కల్పించినట్లు తెలిపారు. కబడ్డీ పోటీల్లో పాల్గొనేవారు ఈ నెల 9 వరకు మంగళవారం సాయంత్రం 5 గంటల లోపు ఎంట్రీ ఫీజు 800 చెల్లించాలని, వివరాలకు 8008044231, బి.బాలు 8297475642, బి.గంగోలి, 7675856515 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

తాగునీటి కాలుష్యంపై చర్చిస్తాం



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : అధికారుల మౌనం మా ఊరు పాలిట శాపం అని, తాగునీటిలో విటిపిఎస్ బూడిద కలుస్తుందని దీనిపై చర్యలు తీసుకోవాలని పోరాట సమితి ఆధ్వర్యంలో కమిషనర్ శంకర్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. తాగునీటిలో బూడిద కలుస్తుందని తెలిసినప్పటికీ చర్యలు తీసుకునే పరిస్థితి లేదని కమిషనర్ తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీకి సరఫరా చేసే మంచినీరు విటిపిఎస్ ఫిల్టర్ బెడ్‌లో నుండి సరఫరా చేస్తున్నామని, ఫిల్టర్ విటిపిఎస్ పరిధిలో ఉందన్నారు. తాగునీటిలో కలుస్తున్న బూడిదపై పరిశీలనలో కూలింగ్ కెనాల్ వద్ద ఉన్న బెడ్స్‌లో ప్లై యాష్ నిండి పైపులు చుట్టూ దట్టంగా కప్పబడి ఉన్న విషయాన్ని పై అధికారులు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారికి ఎఈ కి తెలిపామన్నారు. ఉన్నతాధికారులతో, విటిపిఎస్ యాజ మాన్యంతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరాట సమితి సభ్యులు చెరుకు వేణుగోపాలరావు, సుజాత, బాబా, భద్ర పాల్గొన్నారు.

ట్యాంకర్‌తో నీటి సరఫరా



ట్యాంకర్‌తో నీళ్లు పడుతున్న దృశ్యం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండలం నరసా పురం గ్రామంలో వేసవి కాలం వల్ల ప్రజలకు నీటి కొరత ఉన్నందున నరసా పురం గ్రామ పం చాయతీ సర్పంచ్ మారిపోగు నాగమణి ట్యాంకర్‌తో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి సరఫరా చేశారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు పాపారావు దగ్గ రుండి పర్యవేక్షిం చారు.

చైతన్య ఐఐటి అకాడమీకి అవార్డు



ప్రజాశక్తి- నందిగామ : దేశంలోనే ప్రఖ్యాత అడ్మిషన్స్ ఆరో సంస్థ ఆధ్వర్యంలో ఐఐటి, ఎన్ఐటి సీట్ల సాధనలో ముందుండే ప్రఖ్యాత విద్యా సంస్థలకు ఇచ్చే ప్రైడ్ అవార్డుకు నందిగామ చైతన్య ఐఐటి అకాడమీ ఎంపికైంది. ఆదివారం విజయవాడలో అత్యంత భారీ స్థాయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కార్తీక్ అమర్నేని అడ్మిషన్స్ ఆరో సంస్థ డైరెక్టర్ చేతుల మీదుగా ప్రైడ్ ఆఫ్ ఇండియన్ ఎడ్యుకేషన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ వారు మాట్లాడుతూ నందిగామలోనే కాకుండా రాష్ట్రస్థాయిలోనే ఎన్ఐటి ఐఐటి సీట్ల సాధనలో చైతన్య ఐఐటి అకాడమీ ముందువరుసలో ఉందని, ఎన్నో గణాంకాల ఆధారంగా చైతన్య ఐఐటి అకాడమీని ఈ అవార్డుకు ఎంపిక చేసామని తెలియజేశారు.

ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఎంకు మద్దతివ్వాలి

31వ డివిజన్ పాదయాత్రలో సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా టిడిపి బిజెపితో జతకడితే, వైసిపి బిజెపికి తొత్తుగా మారిందని, ఇటువంటి స్థితిలో ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పోరాడుతున్న సిపిఎం, కమ్యూనిస్టులకు సెంట్రల్ నియోజకవర్గంలోని ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పేర్కొన్నారు. విజయవాడ 31వ డివిజన్ శ్రీనగర్ కాలనీ, టీచర్స్ కాలనీ, ముత్యాలంపాడు, కాలువకట్ట తదితర ప్రాంతాల్లో జరిగిన 'మార్పు కోసం సి.పి.ఎం' పాదయాత్ర, ఇంటింటి ప్రచారంలో బాబూరావు, సిపిఎం నేతలు పాల్గొని సోమవారం విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వివిధ వర్గాల ప్రజలు తీవ్రమైన అసంతృప్తి వెలిబుచ్చారు. ప్రభుత్వ రంగాన్ని నాశనం చేస్తున్న బిజెపి, మోడీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉండాలని ఘంటాపదంగా తెలిపారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాల దుష్ట విధానాల వల్ల విజయవాడ నగర ప్రజల ఆర్థిక స్థితిగతులు దిగజారిపోయాయన్నారు. రాజధాని అమరావతిని మోడీ, జగన్ చిన్నాభిన్నం చేశారని, విజయవాడ నగరాన్ని అధోగతి పాలు చేశారని దుయ్యబట్టారు. నగరంలోని అన్ని వర్గాల ప్రజలు దెబ్బ తిన్నారన్నారు. రైల్వే కూడలి అయినా విజయవాడలో రైల్వే స్టేషన్‌ను 99 సంవత్సరాలు లీజు పేరుతో తెగ నమ్ముతున్నారని దుయ్యబట్టారు. అంతేగాక రైల్వే ఉద్యోగుల సంఖ్యను కుదించారని అన్నారు. డి మార్ట్, రిలయన్స్ తదితర బడా కార్పొరేట్ కంపెనీలను ప్రోత్సహించి వ్యాపార రంగాన్ని దెబ్బతీశారన్నారు. చిన్నా మధ్యతరగతి వ్యాపారులు కుదేలయిపోయారని విమర్శించారు. భవన నిర్మాణం రంగం స్తంభించింది, కొత్త నిర్మాణాలు సాగటం లేదు, కార్మికులకు ఉపాధి దెబ్బతిందని ఆందోళన వ్యక్తం చేశారు. రవాణా రంగం అస్తవ్యస్తమయ్యిందన్నారు.. ఆటోనగర్ బోసిపోతుందన్నారు. కార్మికులు పనులు లేక అల్లాడుతున్నారని అన్నారు. లారీ, మోటార్ రంగం సంక్షోభంలో పడిందని విమర్శించారు. నగరంలోని లారీ ఆపరేటర్లు కోలుకోలేని దెబ్బ తిన్నారన్నారు. రవాణా రంగంలో పన్నుల పెంపు, భారీ పెనాల్టీలు, పెట్రోల్, డీజిల్ రేట్ల పెంపుదలతో అస్తబిస్తుగా ఉన్న ఈ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. అసంఘటిత కార్మికులకు పనులు లేవు, ఆదాయం పడిపోయిందన్నారు. వేతనాలు పెరగలేదని, కార్మిక సంక్షేమ పథకాలు రద్దయ్యాయన్నారు. పన్నులు భారాలు, ధరలు పెరిగిపోయి జీవనం కష్టంగా మారిందన్నారు. కొత్త పరిశ్రమ లేదు, కొత్త సంస్థ ప్రారంభం కాలేదు, చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేవు, వలసలు వెళ్ళిపోతున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సి.పి.ఎం, కమ్యూనిస్టులు అటు కేంద్రం పైన, ఇటు రాష్ట్రం పైనపోరాడుతున్నాయని అన్నారు. మోడీ, జగన్ ప్రభుత్వాల దుర్మార్గాలను ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రంలో వైసిపితో పాటు, కేంద్రంలో మోడీ గద్దె దిగాలని ప్రజల ఆకాంక్షిస్తున్నారని అన్నారు. ఈ పాదయాత్రలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి.రమణరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, నాయకులు టి. ప్రవీణ్, మోతి, నాగరాజు,కళ్యాణ్, సుప్రజ, శివ, ఏ.వెంకటేశ్వరరావు,పీరు తదితరులు పాల్గొన్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న బాబూరావు

లిటిల్ బ్రైన్స్ వార్షికోత్సవ వేడుకలు





ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : చిన్నారుల కేరింతలు... ఆట ... పాటలు... నృత్యాలతో లిటిల్ బ్రైన్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు సందడిగా జరిగాయి. 'పాఠశాల పండుగ' పేరుతో మొగల్‌రాజపురంలోని సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ బ్రైన్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు నగరంలోని అమ్మ కళ్యాణమండపంలో సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగాయి. కేజీ నుండి 9వ తరగతి విద్యార్థులు వివిధ నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్, ప్రముఖ విద్యావేత్త ఫణి ప్రసాద్ ముక్తేవి మాట్లాడుతూ విద్యార్థులలో అద్భుతమైన శక్తి సామర్థ్యాలు దాగి ఉన్నాయని వాటిని వెలికితీయటానికి తమ పాఠశాల ఆధ్వర్యంలో విద్యా, సామాజిక, సాంస్కృతిక, సైన్సు, విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థికి చదువుతో పాటు ఆట పాటలు అన్ని రంగాలలో నైపుణ్యతను పెంపొందించి ఆల్‌రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఒత్తిడి లేకుండా సృజనాత్మకతతో కూడిన విద్యను అందించడంలో నగరంలోనే లిటిల్ బ్రైన్స్ స్కూల్ అత్యుత్తమంగా ఉందని తెలిపారు. తమ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవాలు పాఠశాల పండుగ పేరుతో వినూత్నంగా విద్యార్థి యొక్క శక్తి సామర్థ్యాలను వెలికితీసే విధంగా నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుధ ప్రవీణా ముక్తేవి మాట్లాడుతూ విద్యార్థి కేంద్రంగానే విద్యా బోధన జరగాలని అపుడే విద్యార్థి అద్భుతాలు సృష్టిస్తాడని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేలా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఇటీవలే పేద విద్యార్థులకు, అనాథ శరణాలయాలకు విద్యార్థులే స్వయంగా తమకు ఇష్టమైన వస్తువులను అందచేశారని తెలిపారు. విద్యార్థి సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకే తమ పాఠశాల అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. తాము నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తల్లిదండ్రుల సహకారం ఉందని, ఈ సందర్భగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండలం స్థానిక సేవా సంఘం కళ్యాణ మండపంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరువూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మెర్సీ జడ్పిటిసి సభ్యులు భీమ్ రెడ్డి లోకేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, కెడిసిసి డైరెక్టర్ భూక్యరాణి మండల కో ఆప్షన్ నెంబర్ జాఫర్ జేమియా మసీదు ప్రెసిడెంట్ బాజీ బాబా వైసిపి పట్టణ అధ్యక్షులు నెక్కలకు కుటుంబరావు, మండల గ్రామ సర్పంచులు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలలో ముందే కూసిన కోయిల

నులక మంచంలో నిద్రిస్తున్న నాకు
వేకువ జాము నిద్దురలో
కలలో కోయిల కూత వినబడింది
పొద్దున్నే లేచి చూస్తే...

వేపకి పూత వచ్చింది!
పెరట్లో మామిడికి కాత వచ్చింది!
మా క్రోధీనామ ఉగాది రానే
వచ్చింది!

వసంత శోభను సింగారించుకున్న
ప్రకతి పరువాలు!
భానుడి ముదిరిన కిరణాలు!
వీచే చల్లని పవనాలు!
నా కోసం పలికినాయి ఉగాది
ఆహ్వానాలు!
లేత మావిచిగురులను మేసే
గండు కోయిలలు!
సంతాన వియోగంతో ఆలపించే
సంతాప గీతికలు!
కవి ఎదను తట్టి లేపిన క్షణాలు!

అవి చూస్తే పొంగిపొర్లదా
కవి గుండె కుండలోని భావాలు!
సాహితీ సేద్యానికి అవే తొలకరి
జల్లులు!

ఈ ఉషస్సుల ఉగాది కోనసీమ
అందంలా ముస్తాబై
షడ్రుచుల పచ్చడితో నా గడప
తొక్కింది!
నా గుమ్మం మామిడి తోరణాలతో
క్రోధి నామ ఉగాదికి స్వాగతం
పలికింది!
ఈ క్రోధి నామ సంవత్సరం
వేపలా చేదుగా ఉంటుందో,
కోకిల గానంలా మధురంగా
ఉంటుందో
పంచాంగమే తెలపాలి!
బతుకుని పచ్చడితో ముడి
వేయాలి!
సర్వేజనా సుఖినోభవంతు అంటూ
అందరూ సవ్యంగా ముందుకు
సాగాలి.!

- లింగనబోయిన హనుమంతరావు,
విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్,
గండ్రాయి, జగ్గయ్యపేట, ఎన్‌టిఆర్ జిల్లా.
చరవాణి : 9010710201.



ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన సిపి

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక ఏ-కన్వెన్షన్ సెంటర్‌లో ఎన్‌టిఆర్ జిల్లా నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా నగరంలోని పోలీస్ సిబ్బందికి, ముస్లిం సోదరులకు సోమవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు అధిరాజ్ సింగ్ రాణా, కె,శ్రీనివాస రావు, టి.హరికష్ణ, కె.చక్రవర్తి, ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి, బి.రామకష్ణ, ఎఇడిసిపిలు టి.కనకరాజు, కష్ణమూర్తి నాయుడు, డి.ప్రసాద్, ఆర్.శ్రీహరిబాబు, కె.ఆర్.ప్రసాద్, శశికాంత్, పలువురు ఎసిపిలు, సిఐలు, ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.